మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
శనివారం
05-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 211
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

శ్రావణ మాసం, శనివారం, తిథి : చవితి ఉ.09.40 వరకు, నక్షత్రం: ఉత్తరాభాద్ర, తె :04.44 వరకు, వర్జ్యం: మ.02.19-03.50 వరకు, దుర్ముహూర్తం: ఉ.07.42-08.33 వరకు, రాహుకాలం: ఉ.09.11-10.46 వరకు

అకస్మిక వరద.. నలుగురి మృతి

కేదార్‌నాథ్ యాత్రకు బ్రేక్

రుద్రప్రయాగ, ఆగస్టు 4 : ఉత్తరాఖండ్‌లోని గౌరీకుండ్ సమీపంలో దాట్‌పులియా వద్ద ఆకస్మిక వరదతో నలుగురు ప్రాణాలు కోల్పోగా.. 9 మంది గల్లంతయ్యారు. మూడు దుకాణాలు వరద నీటిలో కొట్టుకు పోయాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వర్షధార జలపాతమార్గంలో పెద్ద ..మిగతా 2లో

ధైర్యం ఉంటే రండి.. చూసుకుందాం

వాళ్ల జరిగిన విధ్వంసానికి ఇమంత్రి పెద్దిరెడ్డి, పోలీసులే కారణం. విచారణ జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలి. ఈ దారిలో వెళ్లకూడదా? ఈ రహదారి మంత్రి పెద్దిరెడ్డి తాత జాగీరా? ప్రజలు తిరగబడితే మీరు పారిపోతారు. నేను మళ్లీ వస్తా.. పుంగనూరు పట్టణమంతా పర్యటిస్తా. తలలు పగులుతున్నా, నెత్తురోడుతున్నా నిలబడిన కార్యకర్తలను అభినందిస్తున్నా. చల్లా బాబుపై దెబ్బపడితే నాపై పడినట్టే. మీ నుంచి కారిన ప్రతి రక్తపు చుక్కా.. నా నుంచి కారినట్టే. ప్రజలకు అండగా ఉంటా..

- చంద్రబాబు

బాంబులకే భయపడలేదు.. రాళ్లకు భయపడతానా?

అంగళ్లు గ్రామంలో వైసిపి దాడులతో ఉద్రిక్తత

పుంగనూరు పుడింగి సంగతి తేలుస్తా

టిడిపి కార్యకర్తలపై దాడులు జరుగుతున్నా పోలీసుల ప్రేక్షకపాత్ర

పులివెందులకే వెళ్లాను.. ఇక్కడికి రాకూడదా?

మంత్రి పెద్దిరెడ్డి తీరుపై మండిపడ్డ చంద్రబాబు

వైసీపీ దాడిలో 20కార్లు ధ్వంసం..

పుంగనూరు పట్టణంలోకి చంద్రబాబుకు అనుమతి లేదని పోలీసులు చెబుతున్నారు. చంద్రబాబు వచ్చే మార్గంలో భీమగానిపల్లి వద్ద ప్రధాన రహదారిపై కంటైనర్ లారీ, వాహనాలను పోలీసులు అడ్డుపెట్టారు. దీంతో పోలీసులు, టీడీపీ కార్యకర్తలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. మరో వైపు అంగళ్లు నుంచి చంద్రబాబు కాన్వాయ్ వెంట వెళ్తున్న టీడీపీ నేతల వాహనాలపై వైసీపీ శ్రేణులు రాళ్ల దాడి చేశాయి. ఈ ఘటనలో దాదాపు 20కి పైగా కార్ల అద్దాలు ధ్వంసమైనట్టు తెలుస్తోంది.

టీడీపీ కార్యకర్తలపై దాడులు చేస్తుంటే పోలీసులు చోద్యం చూశారు. డీఎస్పీ తన యూనిఫామ్ తీసేయాలి. బాంబులకే భయపడలేదు.. రాళ్లకు భయపడతానా? ధైర్యం ఉంటే రండి చూసుకుందాం. పులివెందులకే వెళ్లాను ఇక్కడికి రాకూడదా? నేనూ చిత్తూరు జిల్లాలోనే పుట్టా. పోలీసుల అండతోనే వైసీపీ నేతలు రాజకీయం చేస్తున్నారు. ఎవరి జోలికీ మేము పోము.. మా జోలికి వస్తే ఊరుకోము.

- చంద్రబాబు

బాధ్యులపై చర్యలు తీసుకుంటాం: చిత్తూరు ఎస్పీ

టీడీపీ కార్యకర్తలపై దాడి వైసీపీ నియంతృత్వానికి పరాకాష్ఠ: లోకేశ్

శ్రేణులు.. 6లో

'సిటీ సెంటర్స్'గా స్టేషన్ల అభివృద్ధి

508 రైల్వేస్టేషన్ల ఆధునికరణ పనులకు ప్రధాని మోడీ శంకుస్థాపన

న్యూఢిల్లీ, ఆగస్టు 4 : రేపు ప్రధాని నరేంద్ర మోడీ దేశంలోని 508 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఆదివారం ఉదయం 11 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టునున్నారు. రూ.24,470 కోట్ల వ్యయంతో అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద కేంద్రం ఈ పనులకు చేపడుతోంది. నగరానికి ఇరువైపులా సరైన అనుసంధానం వుండేలా 'సిటీ సెంటర్స్'గా స్టేషన్లను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అంతేకాకుండా రైల్వేస్టేషన్ చుట్టూ నగరం లేదా పట్టణ అభివృద్ధి కేంద్రీకృతమై వుండేలా ఈ నిర్మాణాలను చేపట్టనున్నారు. స్థానిక సంస్కృతి, వారసత్వం, వాస్తుకు ప్రాధాన్యత నిచ్చేలా స్టేషన్ భవనం రూపకల్పన చేయనున్నారు. మరోవైపు ఈ 508 స్టేషన్లు దేశంలోని 27 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను కలిగి ఉన్నాయి. వీటిలో ఉత్తరప్రదేశ్, రాజస్థాన్లలో 55, బీహార్‌లో 49, మహారాష్ట్రలో 44, పశ్చిమ బెంగాల్లో 37, మధ్యప్రదేశ్‌లో 34, అస్సాంలో 32, ఒడిశాలో 25, పంజాబ్‌లో 22 ఉండగా.. గుజరాత్, తెలంగాణలో 21 ..మిగతా 2లో

రాహుల్‌కు సుప్రీంలో ఊరట

సుప్రీం తీర్పుతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు

ఇండియా ఐడియాలజీని రక్షించడమే లక్ష్యం

నా దారి రహదారి అంటూ రాహుల్ ట్వీట్

న్యూఢిల్లీ, ఆగస్టు 4 : పరువు నష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి భారీ ఊరట లభించింది. ఆయన దోషి అని సూరత్ కోర్టు ఇచ్చిన ..మిగతా 2లో

రామమందిరం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారు

అతిథిగా ప్రధాని నరేంద్రమోదీ!

లఖ్‌నవూ, ఆగస్టు 4 : అయోధ్యలో నిర్మితమవుతున్న రామమందిరం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. వచ్చే ఏడాది జనవరిలో ప్రారంభోత్సవం జరగనుందని రామ మందిరం ట్రస్టు సభ్యులు వెల్లడించారు. ప్రధాని నరేంద్రమోదీని ఈ వేడుకకు ఆహ్వానించనున్నారు. 'రామజన్మ భూమి ప్రారంభోత్సవం వచ్చే ఏడాది ..మిగతా 2లో

విప్లవం లాంటి మార్పు

ఆప్కాబ్ నిలబడిన పరిస్థితి చూస్తే గర్వంగా ఉంది : సీఎం జగన్

ఆప్కాబ్‌కు ప్రాణం పోసిన దివంగత వైఎస్

లాభాల్లోకి తీసుకుని వచ్చేలా కృషి చేశారు

రైతులను ఆదుకునేలా తీర్చదిద్దారు

బ్యాంకు నూతన లోగో, పోస్టల్ స్టాంపు ఆవిష్కరించిన ముఖ్యమంత్రి

ఆప్కాబ్ - డిజిటలైజేషన్- కంప్యూటరైజేషన్

మరింత మెరుగ్గా ఆప్కాబ్...

ఆప్కాబ్ వజ్రోత్సవ వేడుకల్లో సీఎం జగన్

వివరాలు.. 2లో

జగన్ దుర్మార్గపు పాలనను తరిమికొట్టాలి

నిజాయతీగా పని చేస్తే గుర్తింపు అదే వస్తుంది

ముందస్తు ఎన్నికలకు సంకేతాలు కనిపిస్తున్నాయి: పవన్ కల్యాణ్

మంగళగిరి, ఆగస్టు 4 (మనం న్యూస్): ఎన్నికల ఏడాదిలో అడుగు పెడుతున్నాం.. ముందస్తు ఎన్నికల సంకేతాలు కనిపిస్తున్నాయని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన క్రియాశీలక నేతలతో పవన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాజా పరిణామాలు చూస్తుంటే ముందస్తు ఎన్నికలు రావొచ్చనిపిస్తోందన్నారు. డబ్బు తీసుకుని సీట్లు ఇచ్చే సంస్కృతి జనసేనలో లేదు. సామాన్యుడిని రాజకీయాల్లోకి రానివ్వకూడదని వైసీపీ భావిస్తోంది. వైసీపీ దృష్టిలో రాజకీయం అంటే భయపెట్టడం, బెదిరించడమే. జనసేన నేతలకు త్యాగం, ..మిగతా 2లో

కొత్త జిల్లాలకు కేబినెట్ ఆమోదం

19 కొత్త జిల్లాలు, మూడు డివిజన్లకు రాజస్థాన్ కేబినెట్ ఆమోదం

జైపూర్, ఆగస్టు 4 : రాజస్థాన్ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కొత్తగా 19 జిల్లాలు, మూడు డివిజన్ల ఏర్పాటుపై ఉన్నత స్థాయి కమిటీ చేసిన ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. దీంతో రాజస్థాన్‌లో మొత్తం జిల్లాల సంఖ్య 50కి చేరుతుందని అదనపు చీఫ్ సెక్రటరీ (రెవెన్యూ) అపర్ణా అరోడా తెలిపారు. కొత్త జిల్లాలను త్వరలోనే నోటిఫై చేయనున్నట్టు ..మిగతా 2లో

వైసిపి 90శాతం హామీలు నెరవేర్చలేదు

నెరవేర్చామని డబ్బా కొట్టుకుంటున్నారు

మాజీమంత్రి, టిడిపి నేత గంటా ఘాటు విమర్శలు

మహా శక్తి చైతన్య రథ యాత్ర ప్రారంభం

2

పవన్ ఎందుకు యాత్ర చేస్తున్నాడో?

ప్రజలకు ఉపయోగపడే పని చేస్తే పవన్‌ను పట్టించుకునేవారేమో

నాలుగేళ్లలో ఎంత అభివృద్ధి జరిగిందో అందరికీ తెలుసు : వైవీ సుబ్బారెడ్డి

విశాఖపట్నం, ఆగస్టు 4 (మనం న్యూస్): జనసేన అధినేత పవన్ కల్యాణ్ విశాఖపట్నం ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్ ఎందుకు యాత్ర చేస్తున్నాడో ఆయనకే తెలియదు అంటూ ఎద్దేవా చేశారు. కాగా, వైవీ సుబ్బారెడ్డి శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. పవన్ కల్యాణ్ వారాహి యాత్రను ప్రజలు కూడా పట్టించుకోవడం లేదు. పవన్.. ..మిగతా 5లో



నేడు చంద్రుడి కక్ష్యలోకి!

చందమామకు చేరువగా చంద్రయాన్-3

మూడింట రెండొంతుల ప్రయాణం పూర్తి.. 'ఇస్రో' వెల్లడి

బెంగళూరు, ఆగస్టు 4 : చంద్రుడిపై పరిశోధనల కోసం భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ చేపట్టిన చంద్రయాన్-3 మిషన్.. మరో కీలక ఘట్టానికి చేరువైంది. ఇప్పటికే భూమి చుట్టూ కక్ష్యలను పూర్తిచేసుకుని జాబిల్లివైపు దూసుకెళ్తోన్న ఈ వ్యోమనౌక.. నేడు చంద్రుడి కక్ష్యలోకి ప్రవేశించనుంది. 'చంద్రయాన్-3'ని చంద్రుడి కక్ష్యలోకి ప్రవేశపెట్టే ప్రక్రియను ఇస్రో శాస్త్రవేత్తలు ఈ నెల 5న (నేడు) రాత్రి 7 గంటల సమయంలో చేపట్టనున్నారు. మరోవైపు.. ఈ వ్యోమనౌక తన ప్రయాణంలో ఇప్పటివరకు మూడింట రెండొంతులు పూర్తి ..మిగతా 2లో

మంచిమాట

మనిషి నోటిని రెండుచోట్లా అదుపులో పెట్టుకోవాలి
ఒకటి తినే చోట ఇంకొకటి
మాట్లాడే చోట ఒక్కటి
ఆరోగ్యాన్ని కాపాడుతుంది
మరొకటి బంధాల్ని
కాపాడుతుంది.

శుభోదయం

సినీ ఫక్కీలో ఎర్రచందనం రవాణా

3

త్వరలో టీటీడీ వెబ్‌సైట్‌లో

రీఫండ్ ట్రాకర్

3 నుండి 5 పనిదినాల్లో కాషన్ డిపాజిట్ రీఫండ్

డయల్ యువర్ ఈవోలో టీటీడీ ఈవో శ్రీ ఎవి.ధర్మారెడ్డి

3

అకస్మిక వరద.. నలుగురి మృతి

(మొదటిపేజీ తరువాయి)

మొత్తంలో వరద నీరు ప్రవహించడంతో ఈ ఘటన చోటు చేసుకుంది. గల్లంతైన వారి ఆచూకీ కోసం అత్యవసర విపత్తు దళాలు గాలిస్తున్నాయి. సీఎం పుష్కర్ సింగ్ ధామి సెక్రటేరియేట్‌లోని విపత్తు నిర్వహణ కంట్రోల్ రూంకు చేరుకొని పరిస్థితిపై ఆరా తీశారు. సహాయక చర్యలను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. నదీ ప్రవాహాలు, కొండచరియలు విరిగిపడే అవకాశాలు ఉన్న ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. అవసరమైతే వాళ్లను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు.

విరిగిపడిన కొండ చరియలు

మరో ఘటనలో.. కేదార్‌నాథ్ పుణ్యక్షేత్రానికి వెళ్లే మార్గంలో గౌరీకుండ్ వద్ద కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో 19 మంది గల్లంతయ్యారు. భారీ శకలాలు కొండ దిగువన ఉన్న దుకాణాలపై పడటంతో అవి మందాకిని నదిలోకి పడ్డాయి. అక్కడ ఉన్నవారంతా నదిలో పడిపోయారు. అయితే, వీళ్లంతా నదీ ప్రవాహంలో కొట్టుకుపోయారా? శిథిలాల కిందే చిక్కుకున్నారా? అనే దానిపై అధికారులు స్పష్టత ఇవ్వలేదు. తాజా పరిస్థితుల నేపథ్యంలో కేదార్‌నాథ్ యాత్రను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఇప్పటికే ఆ మార్గంలో వెళ్తున్న వారిని వెనక్కి రప్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా ఎస్పీ సంఘటన స్థలికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు.

రామమందిరం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారు

(మొదటిపేజీ తరువాయి)

జనవరి మూడో వారంలో నిర్వహిస్తాం. జనవరి 21 నుంచి 23 వరకు కార్యక్రమాలు జరగనున్నాయి. ప్రధాని నరేంద్రమోదీని ప్రారంభోత్సవానికి ఆహ్వానిస్తాం. సాధువులు, ప్రముఖులను సైతం ఈ వేడుకకు ఆహ్వానిస్తామని' రామమందిర ట్రస్టు కార్యదర్శి చంపత్ రాయ్ పేర్కొన్నారు. ఆలయ ప్రారంభోత్సవంలోని ప్రధాన ఘట్టాన్ని రాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తామన్నారు. వివిధ పార్టీల రాజకీయ నేతలను ఆహ్వానిస్తామని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఎలాంటి వేదిక, బహిరంగ సభ ఉండబోదని స్పష్టం చేశారు. ఈ వేడుకకు 136 సనాతన సంప్రదాయాలకు చెందిన 25వేల మంది హిందూ మత పెద్దలను ఆహ్వానించాలని యోచిస్తున్నట్లు రాయ్ తెలిపారు. ఆ జాబితా సిద్ధమైన తరువాత ట్రస్టు అధ్యక్షుడు మహంత్ నిత్య గోపాల్దాస్ సంతకంతో వారికి ఆహ్వాన పత్రాలు పంపిస్తామన్నారు. వచ్చిన సాధువులకు మఠాల్లో ఆతిథ్యం ఇస్తామని చెప్పారు. 10వేల మంది సాధువులు ఆలయ పరిసరాల లోపల నిర్వహించే పూజా కార్యక్రమాల్లో పాల్గొంటారని వివరించారు.

కొత్త జిల్లాలకు కేబినెట్ ఆమోదం

(మొదటిపేజీ తరువాయి)

చెప్పారు. కేబినెట్ తీసుకున్న ఈ నిర్ణయంతో జైపూర్ జిల్లా జైపూర్, జైపూర్ రూరల్గా; అలాగే, జోధ్‌పూర్ జిల్లా జోధ్‌పూర్, జోధ్‌పూర్ రూరల్ జిల్లాలుగా ఏర్పాటు కానున్నాయి. అలాగే, కొత్తగా బన్సవారా, పాలి, సికర్లను డివిజన్లుగా ఏర్పాటు చేయడంతో మొత్తం డివిజన్ల సంఖ్య 10కి చేరింది. రాష్ట్రంలో కొత్తగా 19 జిల్లాలు, మూడు రెవెన్యూ డివిజన్లను ఏర్పాటుపై రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గహ్లోత్ మార్చి నెలలోనే అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. దీనిపై అధ్యయనానికి ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ తాజాగా ఇచ్చిన నివేదికపై చర్చించిన మంత్రి వర్గం ఆమోదముద్ర వేసింది. కేబినెట్ భేటీ అనంతరం సీఎం గహ్లోత్ మీడియాతో మాట్లాడారు. కొత్త జిల్లాల ఇంఛార్జి మంత్రులు ఆగస్టు 7న అధికారికంగా ప్రారంభిస్తారని తెలిపారు. కొత్త జిల్లాల ఏర్పాటుతో పరిపాలన మెరుగుపడటంతో పాటు వివిధ పనుల నిమిత్తం జిల్లా కేంద్రాలకు వెళ్లే ప్రజలకు ఉపశమనం కలుగుతుందన్నారు. ప్రజలకు సుపరిపాలన అందించే దిశగా ఇది రాష్ట్ర ప్రభుత్వం వేస్తున్న మరో అడుగన్నారు. అలాగే, ఉన్నత స్థాయి కమిటీ గడువును మరో ఆరు నెలల పాటు పొడిగిస్తున్నట్టు ప్రకటించిన సీఎం.. ప్రజలు తమ సలహాలు, సూచనల్ని ఆ కమిటీకి పంపించవచ్చని తెలిపారు.

రాహుల్‌కు సుప్రీంలో ఊరట

(మొదటిపేజీ తరువాయి)

తీర్పును సుప్రీంకోర్టు నిలిపివేసింది. తన దారిలో అడ్డం కులు ఏమొచ్చినా.. తన కర్తవ్యం ఎప్పటికీ మారదని, ఇండియా ఐడియాలజీని రక్షించడమే తన ధ్యేయమని ట్విటర్ వేదికగా రాహుల్ చెప్పుకొచ్చారు. మరోవైపు.. సుప్రీంకోర్టు తీర్పుతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నాయి. ఈ కేసులో సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది కాబట్టి.. రాహుల్‌పై ఎంపీగా పడిన అనర్హత వేటు తొలగిపోయే అవకాశం ఉంది. ఒకవేళ ఈ వేటు వెంటనే తొలగిపోతే.. ఈ వర్షాకాలం పార్లమెంట్ సమావేశాల్లోనే రాహుల్ పాల్గొనే అవకాశం ఉంది. కాగా.. 2019లో కర్ణాటకలో జరిగిన ఒక ఎన్నికల సభలో మోదీ ఇంటిపేరుపై రాహుల్ గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 'దొంగలందరి ఇంటి పేరు మోదీ ఎలా అవుతోంది?' అంటూ ఆయన వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై పూర్ణేశ్ మోదీ అనే వ్యక్తి పరువు నష్టం దావా వేశారు. దీనిని విచారించిన సూరత్ కోర్టు.. రాహుల్‌ని దోషిగా తేలుస్తూ, రెండేళ్ల జైలు శిక్ష విధించింది. ఫలితంగా.. ప్రజా ప్రాతినిధ్య చట్టం కింద రాహుల్‌పై అనర్హత వేటు పడగా, ఆయన లోక్‌సభ సభ్యత్వాన్ని కోల్పోయారు. అప్పుడు రాహుల్ తనకు విధించిన శిక్షపై స్టే విధించాలని కోరగా.. గుజరాత్ హైకోర్టు దాన్ని కొట్టివేసింది. దీన్ని సవాల్ చేస్తూ సర్వోన్నత న్యాయస్థానం ఆశ్రయించారు. ఈ క్రమంలో.. ఈ కేసుని సుప్రీం విచారించి, వాదోపవాదనల అనంతరం రాహుల్ గాంధీకి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. రెండేళ్ల జైలుశిక్షపై స్టే విధించింది. పరువు నష్టం దావా కేసులో రాహుల్ గాంధీకి ఊరటనిచ్చింది. సత్యమే గెలిచింది అంటూ రాహుల్‌కి మద్దతుగా ట్వీట్‌లు చేస్తున్నారు కాంగ్రెస్ సీనియర్ నేతలు. ఈ తీర్పు రాహుల్ స్పందించారు. ఆసక్తికర ట్వీట్ చేశారు. తన దారిలో ఏది అడ్డొచ్చినా పట్టించుకోనని తేల్చి చెప్పారు. 'నా దారిలో ఏదైనా రానివ్వండి. నా విధి మాత్రం ఒక్కటే. ఇండియాను రక్షించడం. ఆ ఐడియాలజీని కాపాడడం' అంటూ ట్వీట్ చేశారు.

నేడు చంద్రుడి కక్ష్యలోకి!

(మొదటిపేజీ తరువాయి)

చేసుకున్నట్లు 'ఇస్రో' వెల్లడించింది. 'చంద్రయాన్-3'ని జులై 14న ఎల్వీఎం3-ఎం4 రాకెట్ ద్వారా విజయవంతంగా భూకక్ష్యలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. మరుసటిరోజు తొలిసారిగా దీని కక్ష్యను పెంచారు. ఇలా 18 రోజుల వ్యవధిలో దశలవారీగా అయిదు సార్లు కక్ష్యను పెంచారు. అయిదో భూకక్ష్య పూర్తయిన అనంతరం.. ఆగస్టు 1న 'ట్రాన్స్ లూనార్ కక్ష్య'లోకి విజయవంతంగా ప్రవేశపెట్టారు. దీంతో ఆ వ్యోమనౌక ప్రస్తుతం చంద్రుడి దిశగా ప్రయాణిస్తోంది. ఈ క్రమంలోనే శనివారం చంద్రుడి కక్ష్యలోకి ప్రవేశించనుంది. అనుకున్నట్లుగానే అంతా సజావుగా సాగితే ఆగస్టు 23న సాయంత్రం చంద్రుడిపై ల్యాండర్ అడుగుపెట్టనుంది.

విప్లవం లాంటి మార్పు..

విజయవాడ, ఆగస్టు 4 (మనం న్యూస్): దివంగత మాజీ సీఎం రాజశేఖర్‌రెడ్డి చనిపోయాక సహకార బ్యాంక్‌లు దెబ్బతిన్నాయని ముఖ్యమంత్రి జగన్ అన్నారు. విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంక్ లిమిటెడ్ వజ్రోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగన్ హాజరై మాట్లాడారు. భారత రైతు అప్పుల్లో పుడతాడు.. అప్పుల్లో పెరుగుతాడు.. అప్పుల్లో చనిపోతాడు అనే నానుడి ఉండేది. పెట్టుబడి కోసం రైతులు అప్పులు చేసే వారు... వడ్డీలు కట్టలేక చనిపోయేవారు. అప్పుడే రైతుల దగ్గరకు బ్యాంకింగ్ వచ్చింది. తక్కువ వడ్డీలకు రుణాలు రైతులకు అందాయి. ఈ బ్యాంక్‌లు కూడా చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. అప్పుడు గత సీఎం రాజశేఖరరెడ్డి ఈ వ్యవస్థను నిలబెట్టి రూ.1850 కోట్లు ఇచ్చారు. 9 జిల్లా కేంద్ర సహకార బ్యాంక్‌లను కూడా అప్పట్లో ఆదుకున్నారు. 2009 కరీఫ్ నుంచి పావలా వడ్డీకే రుణాలు ఇప్పించారు. రాష్ట్రంలో సహకార సంఘాలు రైతుల పరిస్థితిపై 1964 చట్టాన్ని మేము సవరించాం. టీసీఎస్‌ను ఇన్వాల్వ్ చేసి మొత్తం డిజిటల్ చేస్తున్నాం. 2019 నుంచి నాలుగేళ్లలో వాణిజ్య కార్యక్రమాలు భారీగా జరిగాయి. గత ఆర్థిక సంవత్సరం ఒక్క ఏలూరు మినహా అన్ని డీసీసీబీలు లాభాల్లో నడుస్తున్నాయి. కడప, కర్నూలు డీసీసీబీలు కూడా లాభాల బాట పట్టాయని సీఎం జగన్ పేర్కొన్నారు. వజ్రోత్సవం సందర్భంగా ఆప్కాబ్ కొత్త లోగోను ముఖ్యమంత్రి జగన్ ఆవిష్కరించారు. ఆప్కాబ్ బ్రాండ్ ఐడెంటిటీ గైడ్‌లైన్స్ బిగ్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన డీసీసీబీలకు అవార్డులు అందజేసారు. సహకారరంగ చరిత్రలో ప్రత్యేకమైన రోజు అన్నారు. చాలా గొప్పగా నిలబడింది అని చెప్పుకునే స్థాయిలో ఆప్కాబ్ ఉంది. ఈ సందర్భంగా రైతన్నలకు, బ్యాంకు సిబ్బందికి, బ్యాంకును సమర్థవంతంగా నిర్వహిస్తున్న యాజమాన్యానికి, బ్యాంకు కార్యకలాపాలలో పాలుపంచుకుంటున్న ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా అభినందనలు తెలియజేసారు. ప్రియతమ నేత రాజశేఖరరెడ్డి కొన్ని విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి ఆప్కాబ్‌ను నిలబెట్టడంలో క్రియాశీలక పాత్ర పోషించారు. అప్పట్లో వైద్యనాథన్ సిఫార్సులను తాను ఆమోదించి.. సహకార పరపతి వ్యవస్థ అంటే కోపరేటివ్ క్రెడిట్ సిస్టమ్‌ను బలోపేతం చేయడం కోసం రూ.1850 కోట్లు ఇచ్చిన తొలి రాష్ట్రంగా గుర్తింపు పొందింది. ఇదొక్కటే కాకుండా రైతులకు మరింత మంచి జరగాలని 9 జిల్లా కేంద్ర సహకారబ్యాంకులు(డీసీసీబీ)కు అప్పట్లో రూ.217 కోట్లు షేర్ కేపిటల్‌గా ఇన్‌ఫ్యూజ్ చేసి సహకార రంగాన్ని ఆదుకున్నారు. పావలా వడ్డీ ? రైతు రుణాలు..రైతులకు మరింత తోడుగా నిలుస్తూ.. 2008 ఖరీఫ్ నుంచి పావలా వడ్డీకి రుణాలు ఇప్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన వ్యక్తి దివంగత నేత రాజశేఖర్‌రెడ్డిఅన్నారు. నాన్నగారు చనిపోయిన తర్వాత మళ్లీ అదే ఒడిదుడుకులు ఈ సహకార రంగంలో ఎదురవడం చూస్తున్నాం. అటువంటి పరిస్థితుల్లో ఈ బ్యాంకును మళ్లీ నిలబెట్టాలి.. తోడుగా నిలబడాలని మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ దిశగా ఆలోచనలు చేయడం మొదలుపెట్టి.. వేగంగా అడుగులు కూడా వేస్తున్నాం.మరింత మెరుగ్గా ఆప్కాబ్... మనం అధికారంలోకి వచ్చిన వెంటనే 2019లో నాబార్డ్ కన్సెటలెన్సీ సర్వీసు అయిన నాబ్‌కాన్స్(నాబార్డు కన్‌స్టలెన్సీ సర్వీసెస్ ప్రైయివేట్ లిమిటెడ్) అధ్యయం చేయమని.. అప్కాబ్‌ను మెరుగైన పరిస్థితుల్లోకి ఎలా తీసుకొని పొగలుగుతామో అధ్యయనం చేయమని నాబ్‌కాన్స్ బృందానికి బాధ్యతలు అప్పగించాం అన్నారు. అదే విధంగా పారదర్శకత, సామర్థ్యం పెంచడంలో భాగంగానే... డీసీసీబీల సీఈఓల ఎంపిక కూడా రాష్ట్రస్థాయిలో ఒక కామన్ సెలక్షన్ కమిటీ ఏర్పాటు చేసి.. దాని ద్వారా చేయడం మొదలుపెట్టాం. తద్వారా డీసీసీబీల సీఈఓలను కూడా మరింత ప్రొఫెషనల్‌గా ఎన్నుకునే కార్యక్రమం తీసుకొచ్చాం అన్నారు. వీటితో పాటు ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం మూలధనాన్ని సమకూర్చుకోలేని డీసీసీబీలకు ఆప్కాబ్‌కు గత ఏడాది రూ.295 కోట్లు షేర్ కేపిటల్ కింద రాష్ట్ర ప్రభుత్వం ఇన్‌ఫ్యూజ్ చేసింది. రాబోయే రోజుల్లో డిజిటలైజేషన్‌లో భాగంగా ప్రతి ప్యాక్‌కు పూర్తిగా అనుసంధానం అయిన వెంటనే.. పారదర్శకత, సామర్థ్యం అన్నవి గణనీయంగా పెరుగుతాయన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో ఒక్క ఏలూరు మినహా అన్ని డీసీసీబీలు లాభాల్లో నడుస్తున్నాయి. నిజంగా ఎంత బాగా నడుస్తున్నాయి అంటే 36 ఏళ్ల తర్వాత లాభాలు గడించిన కర్నూలు డీసీసీబీని ఇవాల

మనం చూస్తున్నాం. 28 సంవత్సరాల తర్వాత లాభాలు పొందిన కడప డీసీసీబీని కూడా చూస్తున్నాం. ఈ సందర్భంగా ఇంత గొప్ప అడుగులు వేయగలిగినందుకు, వేయించినందుకు సిబ్బందికి, యాజమాన్యానికి అందరికీ మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. రాబోయే రోజుల్లో విపరీతమైన మార్పులు చోటుచేసుకుంటాయి. ప్రతి గ్రామంలోనూ డిజిటల్ లైబ్రరీలు తయారవుతున్నాయి. ఆప్కాబ్ ఇంకా గొప్పగా ఎదగాలని, దేవుడు ఆశీర్వదించాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు.

జగన్ దుర్మార్గపు పాలనను తరిమికొట్టాలి

(మొదటిపేజీ తరువాయి)

బాధ్యత జవాబుదారీతనం ఉండాలి. జనాల్ని దోచుకునే నేతలు కాదు, తమ సొమ్మును పంచే నేతలు కావాలి. డబ్బుతో ఓట్లు కొనమని నేను చెప్పడం లేదు. కానీ, నాయకులు కావాలంటే ఖర్చు పెట్టి తీరాలి.. తప్పదు. రూపాయి ఖర్చు చేయకుండా ఎవరూ నాయకులు కాలేరు. వచ్చే 25 ఏళ్ల గురించి ఆలోచించే నేతలు కావాలి. భావితరం గురించి ఆలోచించే నేతలు వేరే పార్టీల నుంచి వస్తే ఆహ్వానిస్తాం. మంచి వారినే పార్టీలోకి ఆహ్వానిస్తున్నాం.. అలాంటి వారిని అడ్డుకునే ప్రయత్నం చేయొద్దు అని పార్టీ నేతలకు పవన్ దిశానిర్దేశం చేశారు. జగన్ పాలించడానికి అనర్హుడు. అటువంటి వ్యక్తిని గద్దె దించాలి. దిష్టి బొమ్మను ఊరేగిస్తే మన వాళ్లపై క్రిమినల్ కేసులు పెట్టారు. బీజేపీ నాయకులపై పోలీసులు దాడి చేస్తే నేను స్పందించా. జనసేన నాయకులపై దాడి జరిగితే కనీసం స్పందించరా? ఎన్డీయే సమావేశంలో మనకు ఎంత ప్రాధాన్యత ఇచ్చారో చూశారు. నిజాయతీగా పని చేస్తే గుర్తింపు అదే వస్తుంది. ఎన్నో తట్టుకుని ప్రజల కోసం నేను నిలబడ్డా. ఒక్కసారి మాట ఇస్తే కంఠం తెగి పడే వరకు అలాగే ఉంటా. భవిష్యత్తులో జనసేన ప్రభుత్వం తప్పకుండా ఏర్పాటు చేస్తాం. నా దేశం కోసం పని చేస్తున్నా అని అనుకోవాలి. జగన్, ఆయన అనుచరులు మానవవనరులను దోపిడీ చేస్తున్నారు. వాటిపై అందరం కలిసి పోరాటం చేయాలి అని పవన్ పిలుపునిచ్చారు.

నన్ను తిట్టారని మీరు ఇష్టం వచ్చినట్లు మాట్లాడొద్దు..

ఇది మన జనసేన కేంద్ర కార్యాలయం. భవన నిర్మాణం పూర్తి అయితే కార్యకలాపాలు ఇక్కడి నుంచే ఉంటాయి. కార్యాలయం వెనక చిన్న నివాసం ఏర్పాటు చేసుకుని ఇక్కడే ఉంటా. మంగళగిరిలోని జనసేన కార్యాలయమే నా ఇల్లు. ప్రజలకు చేరువగా ఉంటూనే వారిని మీ ఓటర్లుగా మార్చుకోవాలి. 2019 మాదిరిగా కాకుండా సరికొత్త విధానంలో అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. స్థానిక అంశాలు, అభిప్రాయాలు, సర్వే నివేదికల ఆధారంగా సీట్ల కేటాయింపు ఉంటుంది. ప్రజల వ్యక్తిగత డేటా ప్రైవేటు సంస్థల చేతికి వెళ్లింది. విశాఖ వారాహి యాత్రతో మరింత బలంగా జనసేన దూసుకెళ్తోంది. అక్కడి దోపిడీ, దౌర్జన్యాలను ప్రజలకు వివరిస్తాం. విశాఖ జిల్లాలో వైసీపీకు ఒక్క సీటు కూడా రాకుండా చేద్దాం. డిబేట్స్‌ను అంశాల వారీగా గట్టిగా సమాధానం చెప్పండి. పొలిటికల్ డిబేట్స్‌ను తప్పుదోవ పట్టించి రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తారు. నన్ను తిట్టారని మీరు కూడా ఇష్టం వచ్చినట్లు మాట్లాడొద్దు. మన జనసేనకు భాష ముఖ్యం. విధానాలపై ప్రశ్నించండి.

నా సినిమాను నేనే వదిలేశా.. మీరు ఆవేశపడొద్దు..

నా సినిమాను నేనే వదిలేశా. మీరు ఎందుకు ఆవేశపడతారు? కావాలని చేసే కుట్రలో మీరు చిక్కుకోవద్దు. జనసేన నాయకుల స్థాయి పెరగాలి. వాళ్ల స్థాయికి మీరు దిగజారొద్దు. నన్ను తిడితే నా శరీరంలో చిల్లులు పడిపోవు కదా. మనం ఏది మాట్లాడినా రాష్ట్రం, ప్రజల కోసం అనేలా ఉండాలి. మూడో విడత వారాహి యాత్రకు అందరూ సిద్ధం కండి. జగన్ దుర్మార్గపు పాలనను తరిమికొట్టాలి. జనసేనను అధికారంలోకి తేవాలి. ఈ ప్రభుత్వాన్ని సాగనంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు అని పవన్ పేర్కొన్నారు.

పుంగనూరు ఘటనను ప్రజాస్వామ్య వాదులు ఖండించాలి: పవన్

పుంగనూరు ఘటనను ప్రజాస్వామ్య వాదులు ఖండించాలని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ప్రతిపక్షం గొంతు నొక్కేలా వైసీపీ సర్కారు వైఖరి ఉందని మండిపడ్డారు. టీడీపీ అధినేత చంద్రబాబు పర్యటనను అడ్డుకునేందుకు వైసీపీ దాడులకు పాల్పడుతోందన్నారు. దాడులు అధికార పార్టీ హింసా ప్రవృత్తిని తెలియజేస్తోందన్నారు. చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో చిత్తూరు జిల్లా పుంగనూరులో శుక్రవారం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. 'ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి' పర్యటనలో భాగంగా అంగళ్లు నుంచి పుంగనూరు బయల్దేరిన చంద్రబాబును అడ్డుకునేందుకు వైసీపీ శ్రేణులు విశ్వప్రయత్నం చేశాయి. అంగళ్లులో వైసీపీ శ్రేణులు రెచ్చిపోయారు. టీడీపీకార్యకర్తలపై రాళ్లు, కర్రలతో దాడికి తెగబడ్డారు. పుంగనూరు వద్ద రహదారికి అడ్డంగా లారీ, వాహనాలు అడ్డుపెట్టారు. పుంగనూరు వెళ్లేందుకు చంద్రబాబుకు అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకునేందుకు ప్రయత్నించారు.

టిడిపి శ్రేణులపై దాడులు దారుణం

- ఆదరణను తట్టుకోలేకే వైసిపి శ్రేణుల దాడులు
- డిజిపికి లేఖ రాసిన వర్ల రామయ్య
- వైసీపీ తీరుపై మండిపడ్డ బోండా ఉమ, నక్కా ఆనంద్ బాబు

అమరావతి, ఆగస్టు 4 (మనం న్యూస్): చంద్రబాబు పర్యటనలో వైసిపి శ్రేణలు దాడులను టిడిప ఖండించింది. పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక దాడులకు తెగిస్తున్నారని మండిపడింది. అన్నమయ్య జిల్లాలో చోటుచేసుకున్న ఘటనపై డీజీపీకి టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య లేఖ రాశారు. లేఖతో పాటు ఈ ఘటనకు సంబంధించిన వీడియో క్లిప్పింగ్స్, గాయాల పాలైన టీడీపీ కార్యకర్తల ఫోటోలను డీజీపీకి పంపించినట్లు వర్ల రామయ్య తెలిపారు. 'వైఎస్ఆర్ సీపీ నాయకులు మరోసారి కురబలకోట మండలం అంగళ్లు గ్రామంలో వైసీపీ గూండాలు టీడీపీ కార్యకర్తలపై దాడులకు తెగబడ్డారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరులే చంద్రబాబు నాయుడు కాన్వాయ్‌పై దాడి చేశారు. ఈ దాడిలో తెలుగుదేశం కార్యకర్తలు అనేకమంది తీవ్ర గాయాలపాలయ్యారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రోద్బలంతో టీడీపీ బ్యానర్ లు, ప్లెక్సీలు సైతం తొలగించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలాగా వైసీపీ గూండాలు వ్యవహరించడంతో పాటు, తెలుగుదేశం కార్యకర్తలపై భౌతిక దాడులకు తెగబడ్డారు. టీడీపీ నాయకులకు చెందిన రెండు ద్విచక్ర వాహనాలు, నాలుగు కార్లను ధ్వంసం చేసి తగలబెట్టారు. గతంలో కూడా ఇటువంటి దాడులు నందిగామ, ఎర్రగొండపాలెంలో చంద్రబాబుపై జరిగాయి. అయినా పోలీసులు వీటిని అరికట్టడంలో పూర్తిగా వైఫల్యం చెందారు. శాంతి భద్రతలకు నిర్లక్ష్యం వహించిన పోలీస్ అధికారులపై వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి. మిగిలి ఉన్న చంద్రబాబు పర్యటనకు తగినంత బందోబస్త్ కల్పించాలని లేఖలో వర్ల రామయ్య పేర్కొన్నారు. వైసీపీ నేతల తీరుపై టీడీపీ నేత బోండా ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీకి వస్తున్న ఆదరణను చూడలేక ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఈ దాడులకు తెగబడుతున్నారు. దాడులు జరుగుతున్నా పోలీసులు ఎందుకు చోద్యం చూస్తూ కూర్చున్నారు. ఈ ఘటనకు కారకులైన డీఎస్పీ, సీఐని వెంటనే సస్పెండ్ చేయాలి. ఈ ఘటనకు కారణం అయిన అధికారులు ఖచ్చితంగా కోర్టు కేసులు ఎదుర్కొక తప్పదు. టీడీపీ అధికారంలో ఉండగా ఎంతో మంది పాదయాత్ర నిర్వహించారు. ఇటువంటి ఘటనలు ఎప్పుడన్నా జరిగాయా. మీ దాడులకు ఎట్టి పరిస్థితుల్లో భయపడేది లేదు. ఇంతకీ రెండింతలు ఉత్సాహంగా టీడీపీ కార్యకర్తలు పని చేస్తారని బొండా ఉమా ఆగ్రహం వ్యక్తం చేశారు. 'చంద్రబాబు యాత్రకు తగిన బందోబస్తు కల్పించాలని ముందుగానే డీజీపీకి లేఖ రాశాం. పోలీసుల వ్యవస్థకి ఇది బ్లాక్ డేగా పరిగణించాలి. మీరు ఎన్ని దాడులు చేసినా చంపిన, కారులను ధ్వంసం చేసినా మా బాధ్యత మేం నెరవేరుస్తాం. ఇంత విధ్వంసం జరుగుతున్నా పోలీసులు వారిని కట్టడి చేయకుండా చోద్యం చూశారు. టీడీపీ కార్యక్రమం జరుగుతుండగా వైసీపీ కార్యకర్తలకు జెండాలు పట్టుకుని అక్కడకు రావడం ఉద్దేశం ఏమిటి. స్థానిక ఎమ్మెల్యే ద్వారకానాథ్ రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఈ దాడులకు కారణం అని బోండా ఉమ ఆరోపించారు. పుంగనూరులో వైసీపీశ్రేణులు దాడులకు తెగబడుతున్నా పోలీసులు నిరోధించడం లేదని మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'పుంగనూరులో టీడీపీ శ్రేణులపై వైసీపీ కార్యకర్తల రాళ్లదాడిని ఖండిస్తున్నాం. పోలీసు వ్యవస్థ పూర్తిగా దిగజారిపోయింది. దాడులకు పాల్పడిన వైసీపీ మూకలను వెంటనే అరెస్ట్ చేయాలి . వైసీపీ నేతలకు ఓటమి భయం పట్టుకుంది. ఓటమి కళ్ల ముందు కనబడుతుంది. అందుకే అరాచకాలకు పాల్పడుతున్నారు.' అని ఆనందబాబు మండిపడ్డారు.

'సిటీ సెంటర్స్'గా స్టేషన్ల అభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నాయి. జార్ఖండ్‌లో 20, ఆంధ్రప్రదేశ్, తమిళనాడులో 18, హర్యానాలో 15, కర్నాటకలో 13 ఉన్నాయి. దీంతో పునరుద్ధరణ పనుల ద్వారా రైల్వే ప్రయాణీకులకు ఆధునిక సౌకర్యాలను అందించనున్నారు. అంతేకాకుండా ట్రాఫిక్ సర్క్యులేషన్, ఇంటర్ మోడల్ ఇంటిగ్రేషన్ వంటి సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారు. దేశంలో అత్యాధునిక ప్రజా రవాణా సదుపాయాలపై ప్రధాని మోడీ స్పెషల్ ఫోకస్ పెట్టారు. దేశవ్యాప్తంగా ప్రజా రవాణాకు రైల్వేలు ప్రాధాన్యతనిస్తున్నాయని.. అందుకు రైల్వేస్టేషన్లలో ప్రపంచస్థాయి సౌకర్యాలను అందించాల్సి అవసరం వుందని మోడీ తెలిపారు. దీంతో దేశంలోని 1309 స్టేషన్లను ఆధునికీకరణ చేసేందుకు ''అమృత్ భారత్ స్టేషన్ పథకం'' ప్రారంభించారు.

బాబు హయాంలో రైతులకు మేలు జరిగిందా?

- కుళ్లికుళ్లి చస్తాడంటూ బాబుకు పోసాని శాపనార్థాలు

అమరావతి, ఆగస్టు 4 (మనం న్యూస్): గతంలో చంద్రబాబు పాలనలో బషీర్‌బాగ్‌లో రైతులపై కాల్పులు జరిపిన విషయం గుర్తు లేదా అని నటుడు, దర్శకుడు పోసాని కృష్ణ మురళీ ప్రశ్నించారు. చంద్రబాబుపై శుక్రవారం పోసాని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో రైతుల ఆత్మహత్యలపై మాట్లాడారా? అని అడిగా రు. చంద్రబాబు ఎలాంటి నీచపు పనులైనా చేయొచ్చా? అని నిలదీశారు. పేదల ఉసురు తగిలి చంద్రబాబు కుళ్లికుళ్లి చస్తారని శాపనార్థాలు పెట్టారు. రైతులను అడ్డం పెట్టుకొని ఇంత డ్రామా ఆడతారా?, అమరావతి రైతులకు విజ్ఞప్తి చేస్తున్నానని, బాబు మాట వింటే అమరావతి రైతులు సర్వనాశనం అయిపోతారన్నా రు. సీఎం జగన్ మోహన్ రెడ్డి పాలన బాగాలేదని నిరూపిస్తే చెప్పుతో కొట్టుకుంటానని పోసాని సవాల్ విసిరారు. జగన్ మం చి పనులు చేస్తుంటే టిడిపి నేతలకు ఏడుపు ఎందుకు వస్తుందని చురకలంటించారు. ఈనాడు, ఎబిఎన్ సంస్థల అధినేతలపై నా పోసాని మండిపడ్డారు. సీఎం జగన్‌పై పడి ఏడవడమే వీరిపని అని, పేపర్‌ను అడ్డం పెట్టుకొని ఇష్టమొచ్చినట్లు రాతలు రాస్తున్నారని ధ్వజమెత్తారు. సీఎం జగన్ ప్రజాన్యాయ స్థానంలో 151సీట్లు గెలిచారని ప్రశంసించారు.

ఆక్సిజన్ మాస్కుగా పేపర్ కప్

- తమిళనాడు ఆస్పత్రి నిర్వాకం

చెన్నై ఆగస్టు 4 : తమిళనాడులోని ఓ ఆస్పత్రిలో బాలుడు పేపర్ కప్‌ను ఆక్సిజన్ మాస్క్‌గా ఉపయోగించిన వీడియో ఆందోళన రేకెత్తిస్తోంది. రాష్ట్రంలోని ఆస్పత్రుల్లో మౌలిక వసతుల కొరత ఏ స్థాయిలో ఉందో ఈ ఘటన వెల్లడిస్తోంది. ప్రాథమిక దర్యాప్తులో వెలుగుచూసిన వివరాల ప్రకారం గత వారం కాంచీ

వైసిపి అవినీతి పాలనను ఎండగడతాం

- ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్

రామకుప్పం, ఆగస్టు 4, మనం న్యూస్ : మండల కేంద్రమైన రామకుప్పంలో శుక్రవారం టి. డి. పి ఆధ్వర్యంలో సూపర్ సిక్స్ సైకిల్ యాత్ర ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్ మాట్లాడతూ మహానాడులో చంద్రబాబునాయుడు తొలివిడతలో ప్రకటించిన ప్రణాళికలను గ్రామగ్రామన ప్రజలకు తెలియజేయడం కోసం టి డి. పి కుటుంబ సభ్యులు సైకిల్ యాత్ర ప్రారంభిస్తున్నట్లు తెలియజేశారు 2024 లో జరగబోవు ఎన్నికల్లో కాబోవు సి. ఎం చంద్రబాబునాయుడుకి కుప్పం నియోజక వర్గంలో లక్ష్య ఓట్లు మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు వై. సి. పి పాలన అవినీతి మయమైందని దౌర్జన్యాలు టి. డి. పి నేతలుపై అక్రమ కేసులు బానాయించడం ఇసుక మద్యం బియ్యం మాపియా చేస్తుందని దుయ్యబట్టారు సి. ఎం జగన్ కుప్పంలో ఎమ్మెల్సీ భరత్ ని ఎమ్మెల్యే గా గెలిపిస్తె మంత్రి పదవి ఇస్తామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు కుప్పం అభివృద్ధి చేయాలని వై.ఎస్ జగన్ కి చిత్తశుద్ధి ఉంటే కుప్పం ఎమ్మెల్సీగా ఉన్న భరత్ కి మంత్రి పదవి ఇచ్చి అభివృద్ధికి తోడ్పతే మేము స్వాగతిస్తామన్నారు వై. సి. పి ప్రభుత్వంలో ఒక అభివృద్ధిపని కూడా చేయలేదన్నారు గ్రామాల్లో ట్రాగు నీటి శుద్ధజల నీరు లేదు హంద్రీ నీవా కాలువ పనులు గుంతలు పడిన తారు రోడ్లు పండుగ తోపా వంటి అభివృద్ధి పనులు కుంటు పడుతున్నాయాన్నారు కుప్పం లో ఎమ్మెల్యే గా భరత్ గెలిస్తే మేము కుప్పం నుండి వెళ్ళి పోతాము భరత్ ఒడిపోతే మీరు కుప్పం నుండి వెళ్ళి పోతారని సవాలు విసిరారు గత టి. డి. పి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను నియోజక వర్గ మహిళా శక్తి అధ్యక్ష రాలు అనసూయమ్మ ఆధ్వర్యంలో రామకుప్పంలో ఇంటింటా వెళ్ళి వివరించారు ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గం నాయకులు మునిరత్నం, సత్యేంద్ర, గోపినాథ్, చంద్రశేఖర్, వెంకటేష్, మండల టి. పి అధ్యక్షుడు ఏ. ఆనందరెడ్డి మాజీ అధ్యక్షుడు ఏ. ఆనందరెడ్డి,రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యాక్షుడు మున స్వామీ, రామమూర్తి, రైతు అధ్యక్షుడు చలపతి, గంట్లగౌ డు,శ్రీనివాసులురెడ్డి,మనోహర్ యువత విశ్వనాథ్ చిన్నికృష్ణ, కామరాజునాయక్, కృష్ణానాయక్,రైతు అధ్యక్షుడు నరేంద్రరెడ్డి గిరిబాబు నాయక్,మహ్మద్ రఫి, చంద్రశేఖర్,నరసింహులు, మునిరెడ్డి,విజయ్ బి. ఎస్ సలం, ఆదిల్,పట్రు,టి. వి రవి, మంజునాథ్, బాలు, సత్య, అవినాష్, వెంకటరమణ, వెంకట్రామారెడ్డి,తదితరులుబపాల్గొన్నారు

త్వరలో టీటీడీ వెబ్‌సైట్‌లో రీఫండ్ ట్రాకర్

- 3 నుండి 5 పనిదినాల్లో కాషన్ డిపాజిట్ రీఫండ్ చెల్లిస్తున్నాం
- డయల్ యువర్ ఈవోలో టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి

తిరుమల,ఆగస్ట్ 4, మనం న్యూస్: తిరుమల శ్రీవారి దర్శనార్థం విచ్చేసి గదులు పొందిన భక్తులకు ప్రస్తుతం రీఫండ్కు సంబంధించిన సమాచారాన్ని ఎస్ఎంఎస్ ద్వారా పంపుతున్నామని, త్వరలో రీఫండ్ను ట్రాక్ చేసేందుకు టీటీడీ వెబ్సైట్లో ట్రాక్ను పొందుపరుస్తామని టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో శుక్రవారం డయల్ యువర్ ఈవో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఈవో భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ స్పీడ్ పోస్టు చేసినపుడు ఏవిధంగా కవర్ను ట్రాక్ చేయవచ్చో అదే తరహాలో రీఫండ్ సొమ్ము సమాచారాన్ని తెలుసుకోవచ్చన్నారు. తిరుమలలో యుపిఐ విధానంలో చెల్లింపులు చేసి గదులు పొందిన భక్తులకు వారు గదులు ఖాళీ చేసిన వెంటనే కాషన్ డిపాజిట్ మొత్తం రీఫండ్ చేయడం జరుగుతోందని చెప్పారు. క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు ద్వారా చెల్లింపులు చేసి గదులు పొందిన భక్తులకు 3 నుంచి 5 పనిదినాలలోపు వారి ఖాతాలకు కాషన్ డిపాజిట్ మొత్తం జమ చేస్తన్నామని తెలిపారు. ఈ సమాచారం ధ్రువీకరించుకోకుండా కొందరు భక్తులు కాల్ సెంటర్లకు ఫోన్లు చేసి, అధికారులకు మెయిళ్లు పంపుతున్నారని, భక్తులు తమ బ్యాంక్ స్టేట్మెంట్లను పరిశీలించుకుని కాషన్ డిపాజిట్ మొత్తం రీఫండ్ కాకపోతేనే సంప్రదించాలని కోరారు. రీఫండ్ కోసం కొందరు భక్తులు సొమ్ము చెల్లించిన బ్యాంకును కాకుండా మరో బ్యాంకు స్టేట్మెంట్ను తప్పుగా సరిచూసుకుంటున్నారని, ఎస్ఎంఎస్లో సూచించిన విధంగా 3 నుండి 5 రోజులు వేచి ఉండడం లేదని వివరించారు. మరికొందరు టీటీడీ నిబంధనల ప్రకారం గది ఖాళీ చేయడం లేదని, వెరిఫికేషన్ కోడ్ సబ్మిట్ చేయకపోవడం, ఫొటో సరిపోలకపోవడంతో రీఫండ్ జనరేట్ కావడం లేదని చెప్పారు.

శ్రీవారి పవిత్రోత్సవాలు...

ఆగస్టు 27 నుంచి 29వ తేదీ వరకు శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలు జరుగనున్నాయి. ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాల్లో యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్లగానీ తెలియక కొన్ని దోషాలు జరుగుతుంటాయి. వీటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా ఆగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు.- పవిత్రోత్సవాలు తిరుమలలో 15-16 శతాబ్దాల వరకు జరిగినట్టు ఆధారాలున్నాయి. 1962వ సంవత్సరం నుంచి దేవస్థానం ఈ ఉత్సవాలను పునరుద్ధరించింది.

భక్తులకు పే లింక్'' ఎస్ఎంఎస్ ...

సిఆర్ఓలో లక్కీడిప్ ద్వారా ఆర్జిత సేవా టికెట్లు పొందిన భక్తులకు జూలై 19వ తేదీ నుండి ప్రయోగాత్మకంగా ఎస్ఎంఎస్ ద్వారా పేలింక్ పంపుతున్నాం. భక్తులు తిరిగి కౌంటరు వద్దకు వెళ్లాల్సిన అవసరం లేకుండా నెట్ బ్యాంకింగ్ లేదా యుపిఐ లేదా క్రెడిట్ కార్డు లేదా డెబిట్ కార్డు ద్వారా ఆన్లైన్లో సొమ్ము చెల్లించి సేవా టికెట్లు ప్రింట్ తీసుకోవచ్చు.- త్వరలో ఎంబీసీ-34 కౌంటర్ వద్ద విచక్షణ కోటాలో కేటాయించే ఆర్జిత సేవా టికెట్లు, బ్రేక్ దర్శన టికెట్లకు కూడా ఈ విధానం అమలు చేస్తాం.

శ్రీవారి పుష్కరిణి మూత ..

తిరుమల శ్రీవారి ఆలయం వద్ద గల పుష్కరిణిలో నీటిని పూర్తిగా తొలగించి పైపులైన్ల మరమ్మతులు, సివిల్ పనులు చేపట్టేందుకు ఆగస్టు 1 నుండి పుష్కరిణిని మూసివేశాం. ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాల ముందు ఈ పనులు చేయడం ఆనవాయితీ. ఈ కారణంగా నెల రోజుల పాటు పుష్కరిణి హారతి ఉండదు. శ్రీవారి భక్తులు పుణ్యస్నానాలు చేసేందుకు వీలుగా పుష్కరిణి పైభాగంలో షవర్లు ఏర్పాటుచేశాం. భక్తులు వీటిని వినియోగించుకోవాలని కోరుతున్నాం.

క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమానికి టీటీడీ సహకారం...

తిరుపతి జిల్లాను క్యాన్సర్ రహితప్రాంతంగా తయారు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామూహిక క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమానికి టీటీడీ సంపూర్ణ సహకారం అందిస్తోంది. దీంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు క్యాన్సర్ పరీక్షలు ఉచితంగా నిర్వహించడం కోసం ఒక పింక్ బస్సును ఆధునిక వైద్యపరికరాలతో జిల్లా యంత్రాంగానికి విరాళంగా అందిస్తాం. అలాగే, గూడురు, చంద్రగిరి, శ్రీకాళహస్తిల్లో క్యాన్సర్ నిర్ధారిత కేంద్రాలకు మరో పింక్ బస్ అందించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. అలాగే స్విమ్స్లో మరో పింక్ బస్ ఏర్పాటు చేస్తాం. టాటా క్యాన్సర్ ఆసుపత్రికి కూడా ఒక పింక్ బస్ అందిస్తాం.

స్విమ్స్‌లో...

స్విమ్స్‌లో త్వరలో లివర్ మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నాం. అలాగే స్విమ్స్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగం రాష్ట్రంలో మరెక్కడా లేని హెచ్పిబి(హెపటో పాంక్రియాటో బిలియరీ) సర్టిఫికేట్ కోర్సును నిర్వహిస్తోంది. ఎయిమ్స్ తదితర ప్రతిష్టాత్మక సంస్థల్లో సూపర్ స్పెషాలిటీ గ్యాస్ట్రో ఎంటరాలజీ చదువుతున్న ఫైనలియర్ విద్యార్థులు ఈ కోర్సును అభ్యసిస్తున్నారు. 50 సీట్లు ఉన్నాయి. వీరికి ప్రముఖ వైద్యులతో శిక్షణ ఇస్తున్నాం.వారణాశిలో చతుర్వేద హవనం- లోకక్షేమం కోసం వారణాశిలో జూలై 28 నుంచి ఆగష్టు 3వ తేదీ వరకు టీటీడీ ఆధ్వర్యంలో శ్రీ శ్రీనివాస చతుర్వేద హవనం కార్యక్రమం నిర్వహించాం. ఏడు రోజుల పాటు రుత్విక్కులు నాలుగు వేదాల్లోని అన్ని మంత్రాలను పఠించి యజ్ఞేశ్వరునికి సమర్పణ చేశారు. అరణ్యపర్వ పారాయణం- తిరుమల నాదనీరాజనం వేదికపై జరుగుతున్న మహాభారత ప్రవచనాల్లో భాగంగా జూలై 23న సభాపర్వం ముగిసింది. జూలై 24 నుండి అరణ్యపర్వ పారాయణం ప్రారంభమైంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తుల కోసం ఎస్వీబీసీ ప్రతిరోజూ రాత్రి 8 నుండి 9 గంటల మధ్య ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేస్తోంది.

వ్యాస మహర్షి రచించిన మహాభారతంలోని ప్రతి శ్లోకాన్ని భక్తులందరితో పలికించాలనే ఉద్దేశంతో ఈ పారాయణ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ఆగస్టు 12న శుద్ధ తిరుమల - సుందర తిరుమల- టీటీడీ విద్యా విభాగం ఆధ్వర్యంలో తిరుమల ఘాట్ రోడ్లు, నడకమార్గాల్లో ఆగస్టు 12వ తేదీన శుద్ధ తిరుమల-సుందర తిరుమల కార్యక్రమం నిర్వహిస్తాం. తిరుపతిలోని అన్ని టీటీడీ కళాశాలలకు చెందిన ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. తిరుమల పవిత్రతను, పరిశుభ్రతను కాపాడడానికి విద్యార్థులు, అధ్యాపకులు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయం. మొదటి విడతగా ఈ ఏడాది మే 13న ఈ కార్యక్రమం నిర్వహించాం.- తిరుమల- తిరుపతి మధ్య నడిచే ఆర్టిసి బస్సుల్లోను, నడకమార్గాల్లోను ఏర్పాటు చేసిన డస్ట్బిన్లలోనే భక్తులు ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను వేసి తిరుమలలో పచ్చదనాన్ని, పవిత్రతను కాపాడేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.ఆగస్టు 25న వరలక్ష్మీ వ్రతం- ఆగస్టు 25న తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో వరలక్ష్మీ వ్రతం వైభవంగా నిర్వహిస్తాం. ఈ సందర్భంగా అమ్మవారు స్వర్ణరథంపై భక్తులకు దర్శనమిస్తారు.

జూలై నెలలో నమోదైన వివరాలు :

దర్శనం :- శ్రీవారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య - 23.23 లక్షలు

హుండీ :- హుండీ కానుకలు - రూ.129.08 కోట్లు

లడ్డూలు :- విక్రయించిన శ్రీవారి లడ్డూల సంఖ్య - 1.10 కోట్లు

అన్నప్రసాదం :- అన్నప్రసాదం స్వీకరించిన భక్తుల సంఖ్య - 56.68 లక్షలు

కల్యాణకట్ట :- తలనీలాలు సమర్పించిన భక్తుల సంఖ్య - 9.74 లక్షలు

ఈ కార్యక్రమంలో జెఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, ఎస్వీబీసీ సీఈవో షణ్ముఖ్ కుమార్,చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, ఎస్ఇ-2 జగదీశ్వర్‌రెడ్డి, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ శ్రీదేవి, విజివో బాలిరెడ్డి, డెప్యూటి ఈవోలు భాస్కర్, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ ద్వారా మరింత పారదర్శకంగా శ్రీవారి సేవ కేటాయింపు

- సేవ కొరకు ఎవ్వరికి డబ్బు చెల్లించవలసిన అవసరం లేదు
- డయల్ యువర్ ఈవోలో ఏవి ధర్మారెడ్డి

తిరుమల,ఆగస్ట్ 4, మనం న్యూస్: స్వచ్ఛంద సేవ అయిన శ్రీవారి సేవలోపాల్గొనే భక్తులు సేవ కొరకు ఎవరికి డబ్బులు ఇవ్వవలసిన అవసరం లేదని, ఆన్ లైన్ విధానం ద్వారా మరింత పారదర్శకంగా శ్రీవారి సేవ కేటాయించడం జరుగుతుందని టీటీడీ ఈవో ఏవి. ధర్మారెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్య భవనంలో జరిగిన డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో పలువురు భక్తులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. శ్రీవారి సేవ ఆన్ లైన్ ద్వారా మాత్రమే కేటాయించడం జరుగుతుందని, ఎవరైనా డబ్బులు తీసుకుని సేవ తీసిస్తామంటే భక్తులు నమ్మవద్దని ఆయన చెప్పారు. సేవ సాఫ్ట్ వేర్ కచ్చితంగా ఉంటుందని, టీటీడీ సర్వర్‌ను ఎవరుహ్యాక్ చేయలేరన్నారు. శ్రీవారి సేవ చేస్తున్న మహిళలను గౌరవప్రదంగా అమ్మ అని పిలవాలన్నారు. 1.శ్రీ కాశీ విశ్వనాధ శర్మ - గుంటూరు శ్రీ మోహన్ - గుంటూరుప్రశ్న : సప్తగిరి విశ్రాంతి భవనంలోని గదులలో హీటర్స్, వెస్ట్రన్ టాయిలెట్స్, కబోర్డ్స్, ఫర్నిచర్ లేవు ఏర్పాటు చేయండి?ఈవో : తిరుమలలో ఇయటివలే రూ.120 కోట్లతో 6 వేల గదులను ఆధునీకరించడం జరిగింది. సప్తగిరి విశ్రాంతి భవనంలోని గదుల ఆధునీకరణకు టెండర్లు పిలిచాము, మరో ఆరు నెలల్లో గదుల ఆధునీకరణ పనులు ప్రారంభమవుతాయి.2. శ్రీ సెల్వ కుమార్ - ఏలూరు, ప్రశ్న : ఆన్‌లైన్‌లో సేవా టికెట్లతో పాటు దర్శనం, వసతి విడుదల చేయండి? ఈవో: తిరుమల, తిరుపతిలో వసతి పొందేందుకు ఆన్లైన్ లో ఒకేసారి విడుదల చేస్తున్నాం.3. శ్రీ రాము - వైజాగ్ ప్రశ్న : తిరుమలలో స్నానపు గదులు అపరిశుభ్రంగా ఉన్నాయి? ఈవో : ఇటీవల సులబ్ సంస్థలో విధులు నిర్వహించే కార్మికులు సమ్మె చేయడం వల్ల భక్తులకు కొంత ఇబ్బంది కలిగిన మాట వాస్తవం. ప్రస్తుతం అంత బాగా ఉంది.4. శ్రీ ప్రతాప్ రెడ్డి - గుంటూరు, శ్రీ పాండు - విజయవాడ, శ్రీ చిన్న - కొత్తగూడెం, శ్రీ వెంకటస్వామి - హైదరాబాద్ ప్రశ్న : మొదటిసారి లక్కీ డిప్ ద్వారా సేవల కేటాయింపు తరువాత, మిగిలిన సేవ టికెట్లు రెండవసారి విడుదల చేయడం లేదు? ఆన్‌లైన్‌లోనే కాకుండా, కరెంట్ బుకింగ్ ద్వారా కూడా దర్శనం టికెట్లు ఇస్తారా?ఈవో: మొదటిసారే సేవా టికెట్లు అయిపోతున్నాయి.సేవ టికెట్లు అడ్వాన్స్ బుకింగ్, లక్కీ డిప్ విధానం, తిరుమల సిఆర్ఓ వద్ద ఒకరోజు ముందుగా పేర్లను నమోదు చేసుకుంటే డిప్ ద్వారా సేవా టికెట్లు కేటాయించబడుతుంది. ఇది కాకుండా ప్రతిరోజు ఆన్లైన్లో రూ.300/- ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు 15 వేలు, ఎస్ ఎస్ డి టోకెన్లు 15 వేలు, దివ్య దర్శనం టోకెన్లు 15 వేలుతిరుపతిలో కేటాయిస్తున్నారు. అదేవిధంగా వైకుంఠం క్యూ కాంప్లెక్స్-2 నుండి ఫ్రీ దర్శనానికి అనుమతించడం జరుగుతుంది.5. స్వప్న - తెలంగాణ ప్రశ్న : అంగప్రదక్షిణ టోకెన్లు ఆన్లైన్లో దొరకడం లేదు, ఆఫ్లైన్లో ఇవ్వండి?ఈవో : ప్రతిరోజు అంగ ప్రదక్షిణకు 750 టికెట్లు ఇవ్వడం జరుగుతుంది ఇందు కోసం భక్తులుఉదయం నుండి సాయంత్రం వరకు వేచి ఉండవలసి వస్తోంది. భక్తుల విజ్ఞప్తి మేరకు ఆన్లైన్లో విడుదల చేయడం జరుగుతోంది.6. శ్రీ ఆనంద్ - కర్ణాటక,



సుదర్శన్ - హైదరాబాద్ ప్రశ్న : భక్తులకు టీటీడీ అందిస్తున్న అన్న ప్రసాదాలు, వసతి, దర్శనము, క్యూలైన్ల నిర్వహణ, ప్రవచన కార్యక్రమాలు చాలా బాగున్నాయి. ఎస్వీబీసీ కన్నడ ఛానల్‌లో ఆన్లైన్లో టికెట్ల విడుదల గురించి సమాచారం తెలపండి?ప్రతి ఆదివారం మధ్యాహ్నం భక్తి, పౌరాణిక చిత్రాలను పునరుద్ధరించండి?ఈవో: కృతజ్ఞతలు, ఎస్వీబీసీలోని అన్ని చానల్లో ఆన్లైన్ సేవ టికెట్లు విడుదల గురించి తెలియజేస్తాం.మన పూర్వికులు మన కందించిన రామాయణం, మహాభారతం, భాగవతం లోని జ్ఞానాన్ని భవితరాలకు కార్యక్రమాలు ప్రసారం అవుతున్నాయి. పౌరాణిక చిత్రాలకు సమయం లేదు.7.శ్రీ జగదీష్ - నల్గొండ ప్రశ్న : తెలంగాణకు చెందిన ప్రజా ప్రతినిధుల లెటర్లకు బ్రేక్ దర్శనం ఇవ్వడం లేదు?ఈవో: ఆ రోజు భక్తుల రద్దీ దృష్ట్యా లెటర్ ద్వారా ఇచ్చే బ్రేక్ దర్శనాల సంఖ్యను తగ్గించడం జరుగుతుంది.8.శ్రీ హరి కిరణ్ - బెంగళూరు ప్రశ్న : క్యూ లైన్ లలోని అత్యవసర గేట్ల ద్వారా అక్కడ ఉన్న భద్రతా సిబ్బంది బయట వారిని పంపుతున్నారు.

అదేవిధంగా లడ్డు కౌంటర్ల వద్ద పక్కనుండి వచ్చి తీసుకు వెళుతున్నారు. దీనివలన భక్తులు చాలా ఇబ్బంది పడుతున్నారు?ఈవో : అక్కడ క్కడ ఇలాంటివి జరుగుతున్న విషయం నా దృష్టికి వచ్చింది. అటువంటి వారిపై చర్యలు తీసుకుంటున్నాం. 9. సత్య - రాజమండ్రి శ్రీ రమణ - ఖమ్మంప్రశ్న : తిరుప్పావడ సేవను ఆన్లైన్లో ఎలా బుక్ చేసుకోవాలి? ఆర్జిత సేవ టికెట్లకు ముందు లక్కి డిప్ టికెట్లు విడుదల చేస్తున్నారు, మొదట లక్కీ డిప్ టిక్కెట్లు విడుదల చేస్తే బాగుంటుంది? ఈవో : తిరుప్పావడ సేవ ఆన్లైన్లో లేదు. అడ్వాన్స్ బుకింగ్ ద్వారా మాత్రమే తీసుకోవాలి, అవి బుక్ అయిపోయాయి. పరిశీలిస్తాం.10. శ్రీ ప్రవీణ్ - కరీంనగర్ ప్రశ్న : తిరుపతి, తిరుమలలో లాకర్ సౌకర్యం పెంచండి?ఈవో: తిరుమలలో ఇప్పటికే నాలుగు పీఏసీలు ఉన్నాయి, మరో పిఏసి నిర్మాణంలో ఉంది. అధిక సంఖ్యలో భక్తులు వస్తున్నారు కావున అందుకు తగ్గట్టుగా లాకర్ల సంఖ్యను పెంచడానికి ప్రయత్నిస్తాం.11. సరోజ - కర్నూల్ ప్రశ్న: కళ్యాణ కట్టలు తలనీలాలు తీసే క్షురకులు డబ్బులు అడుగుతున్నారు?ఈవో: తిరుమలలో డబ్బులు ఇవ్వకండి. ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.12. రమణ - ఖమ్మం ప్రశ్న : కళ్యాణోత్సవం చేసుకున్న గృహస్థులకు ఇచ్చే పెద్ద లడ్డు, వడ పునరుద్ధరించండి?ఈవో : శ్రీవారి దర్శనం చేసుకున్న ప్రతి ఒక్కరికి ఒక ఉచిత లడ్డు ఇవ్వాలని టిటిడి నిర్ణయించింది. లడ్డు కౌంటర్ల వద్ద అదనపు లడ్డూలు కొనుగోలు చేయవచ్చు.13. శ్రీనివాస్ - కర్నూల్ ప్రశ్న : శ్రీవారి ఆర్జిత సేవలు, దర్శనం ఆన్‌లైన్‌లో దొరకడం లేదు. గతంలో టిటిడి కళ్యాణ మండపంలో టికెట్స్ ఇచ్చేవారు, తిరిగి ప్రారంభించండి?ఈవో : నేడు ప్రతి గ్రామంలో ఇంటర్నెట్ సౌకర్యం ఉండటం వలన ఆన్లైన్లో విడుదల చేస్తున్నాం. తిరుపతిలో నేరుగా వచ్చి ఆఫ్ లైన్లో టికెట్లు తీసుకోవచ్చు.14. శ్రీ సర్వేశ్వరరావు - ఏలూరుప్రశ్న: శ్రీవాణి టికెట్లు ఎలా పొందాలి?ఈవో: ఆన్ లైన్, ఎయిర్ పోర్ట్‌లో బోర్డింగ్ పాస్ చూపించి, తిరుమల జేఈవో క్యాంప్ ఆఫీసులో శ్రీవాణి టిక్కెట్లు పొందవచ్చు. 15. శ్రీ పరశురాం - అనంతపురం ప్రశ్న : అన్నమయ్య కీర్తనలను పుస్తక రూపంలో తీసుకురండి. ఈవో : అన్నమయ్య కీర్తనలు16వ శతాబ్దంలోనివి, వాటిని అర్థం చేసుకోవడం కష్టం. టీటీడీ 20 మంది ప్రముఖ పండితులతో అన్నమయ్య కీర్తనలలోని అర్థ- తాత్పర్యాలతో పుస్తకాలను రూపొందిస్తుంది. ఇప్పటికే 1000 సంకీర్తనలు అర్థ - తాత్పర్యాలతో ప్రచురించడం జరిగింది. 16. శ్రీ శంకర్ గౌడ్. - హైదరాబాద్ ప్రశ్న : రూ.300/- ప్రత్యేక ప్రవచనం దర్శన టికెట్లు మూడు నెలల ముందు విడుదల చేయడం వల్ల దాదాపు పది శాతం మంది రావడం లేదు, వారికి క్యాన్సల్ చేసుకుని అవకాశం కల్పించండి? వైకుంఠ ఏకాదశి టికెట్లు ఎప్పుడు విడుదల చేస్తారు?ఈవో: దర్శనం టికెట్లు పొందిన భక్తులు క్యాన్సిల్ చేయడం లేదు. వైకుంఠ ఏకాదశికి డిసెంబర్‌లో రూ.300/- ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు, శ్రీవాణి టికెట్లు విడుదల చేస్తున్నాం.17. శ్రీ రమణ - విశాఖపట్నం. శ్రీ దివాకర్ - హైదరాబాద్ప్రశ్న : వయోవృద్ధులు మోకాళ్ల నొప్పులు కీళ్ల ఆపరేషన్లు చేసుకున్న వారిని ప్రత్యేకంగా దర్శనం కల్పించేందుకు చర్యలు తీసుకోండి?సీనియర్ సిటిజన్స్ దర్శనానికి వయసు 65 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలు చేస్తే బాగుంటుంది? ఈవో: పరిశీలిస్తాం.18. శ్రీ బాలకృష్ణ - ప్రశ్న : తిరుమలలో ధర్మ రథాలు ఆపినా ఆపడం లేదు. లగేజీ, పిల్లలతో చాలా ఇబ్బంది పడుతున్నాం.ఈవో: ధర్మ రథాలు ప్రతి రెండు నిమిషాలకు ఒక బస్సు వస్తుంది. బస్ స్టాప్స్ వద్ద ఆపుతారు. ఈ కార్యక్రమంలో జేఈవోలు శ్రీమతి సదా భార్గవి, వీరబ్రహ్మం, సివి అండ్ ఎస్ ఓ నరసింహ కిషోర్, సిఈ నాగేశ్వరరావు,ఎస్వీబీసీ సీఈవో షణ్ముఖ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సినీ ఫక్కీలో ఎర్రచందనం రవాణా

- 10మంది స్మగ్లర్లు అరెస్టు
- 10దుంగలు, అంబులెన్సు స్వాధీనం
- మరో నలుగురు కోసం గాలింపు

తిరుపతి క్రైమ్, ఆగస్ట్ 4, మనం న్యూస్: ఎర్రచందనం దుంగలు అక్రమ రవాణా కొత్త పుంతలు తొక్కుతోంది. రోగులకు ఉపయోగించే అంబులెన్సులలో రవాణా చేస్తూ పోలీసుల దృష్టిలో కారం కొట్టే ప్రయత్నం చేశారు. చెక్ పోస్టుల వద్ద అంబులెన్స్ సైరన్ వేసుకుని, లోపల రోగి ఉన్నాడని చెప్పి వేగంగావెళ్లిపోయి ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడుతుండగా, టాస్క్ ఫోర్సు పోలీసుల దృష్టికి వచ్చింది. ముందుగా అందిన సమాచారంతో కర్నూలు డీఐజీ సెంథిల్ కుమార్ ఆదేశాల మేరకు డీఎస్పీ మురళీధర్ అధ్వర్యంలో కడప సబ్ కంట్రోల్ నుంచి ఆర్ఐ చిరంజీవి టీమ్ లోని ఆర్ఎస్ఐ రాఘవేంద్ర బృందం బాలపల్లి అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారని టాస్క్ ఫోర్సు డీఎస్పీ మురళీధర్ తెలిపారు. రైల్వే కోడూరు రేంజిలోని బాలపల్లి ఈస్ట్ రేంజి అటవీ ప్రాంతంలో ఒక వ్యక్తి మోటార్ సైకిల్ మీద కనిపించగా. అతను సమాధానం చెప్పక పోవడంతో, అతనిని తీసుకుని ముందుకు వెళ్లినట్లు తెలిపారు. అక్కడ ఒక అంబులెన్సు కనిపించింది. అంబులెన్సులో ఎర్రచందనం దుంగలను ఎక్కిస్తున్నారు. దీంతో వారిని చుట్టుముట్టే సరికి అక్కడ ఏడుగురు స్మగ్లర్లను అరెస్టు చేశారు. వారిని విచారించిన మీదట నెల్లూరు జిల్లా వింజమూరుకు చెందిన రమణారెడ్డి అనే వ్యక్తి తమిళనాడుకు చెందిన ఏలగిరి అనే మేస్త్రీ ద్వారా కూలీలను సమకూర్చుకుని బెంగుళూరుకు పంపుతారు. అక్కడ నుంచి

ప్రసాద్ అనే వ్యక్తి తమిళ కూలీలను తీసుకుని అనంతపురం, గుత్తి మీదుగా తిరుపతి చేరు కుని, అక్కడ నుంచి బాలపల్లి అటవీ ప్రాంతానికి పంపి స్తారని తెలుసుకున్నారు. బాలపల్లిలో దుంగలు తీసుకుని అంబులెన్సులోకి ఎక్కించుకుంటారు. లక్ష్మీనరసయ్య అనే వ్యక్తి అంబులెన్సుకు డ్రైవరుగాను, ప్రసాద్, మహేష్ అనే వ్యక్తులు రోగులుగా నటిస్తున్న ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తున్నారు. ఈ కేసులో మొత్తం 14మంది ఉండగా, 10మందిని అరెస్టు చేశారు. వారిలో కడపకు చెందిన నిమ్మల ప్రసాద్ (49), లక్ష్మీ నరసయ్య (47), పొద్దు టూరు జి.సతీష్ కుమార్ (37), తమిళనాడు తిరువన్నా మలైకు చెందిన మరిదిరి (61), గోవిందన్ (45), కాళి (49), జి.సేతు (35), కాశి (35), హరి (25), రాజు మాణిక్యం (40) లుగా గుర్తించారు. మరో నలుగురు కోసం గాలించడానికి ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డితో ప్రత్యేక టీమ్ నియమించారు. ఈ కేసును తిరుపతి టాస్క్‌ఫోర్సు పోలీసు స్టేషన్‌లో నమోదు చేసి సీఐ జి.శ్రీని వాసులు దర్యాప్తు చేస్తున్నారు. పట్టుబడిన దుంగలు, వ్యాను కలిపి సుమారు రూ.20లక్షల వరకు ఉంటుందని డీఎస్పీ మురళీధర్ తెలిపారు. ఈ కేసులో కింగ్ పిన్ ల కోసం గాలిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో ఆర్ ఐ సురేష్ కుమార్ రెడ్డి, సీఐ శ్రీనివాసులు, ఎఫ్ఆర్ ఓ ప్రేమ పాల్గొన్నారు.

10న జాతీయ నులిపురుగుల దినోత్సవం తప్పక పాటించాలి

- ఎంపీడీవో పరమేశ్వర్ రెడ్డి

పీలేరు, ఆగస్టు 4, మనం న్యూస్ : పీలేరు నియోజకవర్గం కలకడ మండలంలో స్టార్ స్పోర్ట్స్ సమావేశం ,10న జరగాల్సిన జాతీయ నులి పురుగుల దినోత్సవ కార్యక్రమము గురువారం ఎంపీడీవో కార్యాలయం సమావేశం మందిరంలో ఎంపీడీవో పరమేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఈనెల 10వ తేదీన గురువారం రోజున జాతీయ నులి పురుగుల దినోత్సవం జరుగుతుంది ఈ కార్యక్రమమునకు ముందుగానే మండల సమావేశం జరుపుకోవడం జరిగినదని. ఈ మండల సమావేశంలో వైద్యాధికారులు ఎర్రకోటపల్లి కలకడ వైద్యాధికారులు మండల ఎంఈఓ అధ్యక్షతన మండలంలోని అన్ని

సుందర తిరుమల - శుద్ధ తిరుమల విజయవంతానికి చర్యలు తీసుకోవాలి

- అధికారులకు జేఈవో సదా భార్గవి ఆదేశం

తిరుపతి(టీటీడీ),ఆగస్ట్ 4, మనం న్యూస్: ఆగస్టు 12వ తేదీ నిర్వహించనున్న శుద్ధ తిరుమల- సుందర తిరుమల కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జేఈవో శ్రీమతి సదా భార్గవి అధికారులను ఆదేశించారు. టీటీడీ పరిపాలన భవనంలో శుక్రవారం ఆమె ఈ అంశంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, తిరుమల పవిత్రత, పర్యావరణాన్ని కాపాడటానికి ఈవో శ్రీ ఎవి ధర్మారెడ్డి పిలుపు మేరకు ఈ ఏడాది మే 13వ తేదీ తొలిసారిగా నిర్వహించిన శుద్ధ తిరుమల సుందర తిరుమల కార్యక్రమం విజయవంతమైందన్నారు. 12వ తేదీ విద్యార్థిని విద్యార్థులతో నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని కూడా అదే తరహాలో విజయవంతం చేయాలన్నారు. టీటీడీ కళాశాలల, ఎన్ఎస్ఎస్, ఎన్ సిసి, ఇతర విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలన్నారు. మొదటి, రెండవ ఘాట్ రోడ్లు, రెండు నడకదారులను ఏడు

సెక్టార్లుగా విభజించి ఒక్కో సెక్టారుకు ప్రత్యేకాధికారిని నియమించాలని ఆమె ఆదేశించారు. హెల్త్, ఫారెస్ట్, విజిలెన్స్ విభాగాలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆమె చెప్పారు. విద్యార్థులకు అవసరమైన తాగునీరు, ఆహారం, టి, స్నాక్స్ ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్ళు తిరుపతి అన్నదానం విభాగంతో సమన్వయం చేసుకుని ఏర్పాటు చేయాలన్నారు.

చెత్త వేసే కవర్లు, డస్ట్ బిన్లు, డిస్పోజల్ మాస్కులు, పరకలు, గ్లౌజులు సిద్ధం చేయాలని హెల్త్ ఆఫీసర్ ను ఆదేశించారు. సీఎంఓ మెడికల్ టీం ను అందుబాటులో ఉంచుకోవాలన్నారు . డిఈవో డాక్టర్ భాస్కర్ రెడ్డి, కళాశాలల ప్రిన్సిపాళ్ళు , ఇతర అధికారులు సమీక్షలో పాల్గొన్నారు.

అనాధాశ్రమానికి దుస్తులు, నోట్ బుక్స్ పంపిణీ

తిరుపతి, ఆగస్టు 4, మనం న్యూస్: తిరుపతి పట్టణం కొర్లకుంట లోని సమర్థ సద్గురు శ్రీ శిరిడి సాయిబాబా మందిర వ్యవస్థాపకులు జవ్వాజి సాంబశివయ్య,భాగ్యమ్మ దంపతులు,ఎస్,ఓ,ఎస్ చిల్డ్రన్స్ విలేజ్ ఆశ్రయానికి దుస్తులు,నోట్ బుక్స్,పంపిణీ చేశారు. సాయిబాబా మందిరం వార్షికోత్సవంలో భాగంగా ప్రతి ఏటా సాయిబాబా ట్రస్ట్ ద్వారా ఆశ్రయాలకు పట్టణంలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలకు, చంద్రగిరి,రామచంద్రపురం, మండలంలోని రెండు మూడు పాఠశాలకు నోట్ బుక్స్,పెన్నులు, పలకలు, ట్రస్ట్ ద్వారా అందజే స్తున్నారు. అందులో భాగంగా ఈ ఏడాది కూడా ఏర్పేడు మండలం నాగపట్నం ఎస్,ఓ, ఎస్ చిల్డ్రన్స్ విలేజ్ అనాధ చిన్నపిల్లల ఆశ్రయం వారికి దుస్తులు, నోట్ బుక్స్,అదేవిధంగా చంద్రగిరి మండలం పనపాకం పంచాయితీలోని అరిగిలవారిపల్లి, పనపాకం, ప్రాథమిక పాఠశా లకు, అంగన్వాడీ కేంద్రాలకు నోట్‌బుక్స్, పలకలను, అందజేశారు. అనంతరం భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ఈ కార్యక్రమం సాయిబాబా మందిర్ వ్యవస్థాపకులు సాంబశివయ్య, భాగ్యమ్మ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జవ్వాజి ఎడ్యుకేషన్ ఇన్ ట్యూట్స్ చైర్మన్ జవ్వాజి గంగాధర్ యాదవ్,పానేటి చెంగల్రాయులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో యస్ ఓ యస్ చిడ్రన్స్ విలేజ్ నాగంపల్లె, ఏర్పేడు మండలం, డైరెక్టర్ పరేష్ బాధ్యత, సత్యనారాయణ, జవ్వాజి కమార్ తదితరులు పాల్గొన్నారు.

వైస్సార్సీపీ క్యాడర్‌ను పట్టిష్టం చేద్దాం

- చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

చిన్నగొట్టిగల్లు, ఆగస్టు 4, మనం న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడే పార్టీ క్యాడర్ ను క్షేత్రస్థాయి నుంచి పటిష్టం చేద్దామని చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. శనివారం మండల స్త్రీ శక్తి భవనంలో ఎంపీపీ యుగంధర్ రెడ్డి అధ్యక్షతన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కార్యకర్తల విస్తృత సమాలోచన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ గెలుపు కోసం కృషి చేసే ప్రతి కార్యకర్తకు పదవి నిచ్చి వారిని ప్రోత్సహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లో ఆదరణ లభిస్తుందన్నారు.చంద్రగిరి నియోజకవర్గ ప్రజల ఆదరణలతో ఎమ్మెల్యేగా గెలిచిన తన తండ్రి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రజలు రుణం తీర్చుకొనేలా ప్రతి కుటుంబాన్ని సంక్షేమంతో ఆదరించారని ఆయన గుర్తు చేసారు .ఎంపీపీ యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి అభివృద్ధి రాష్ట్రానికే ఆదర్శం అన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ప్రతి కుటుంబాన్ని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆదరించారన్నారు. ఈసారి జరిగే ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో జడ్పిటిసి స్వరూప మహేందర్ రెడ్డి పార్టీ డివిజనల్ అధ్యక్షుడు తమ్మిశెట్టి గురుశంకర్, కన్వీనర్లు కొండారెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీలు దామోదర్ రెడ్డి సునీత దాము, అమరావతి, సర్పంచులు మనోహర్ సాకిరి భూపాల్, శంకర్ రెడ్డి,కుమారి, శశి ప్రియ, విజయ్ కుమార్, రోజా రాణి, నాయకులు ఖదీర్ అహ్మద్,భాస్కర్ రెడ్డి లోకనాథ్ రెడ్డి,సినిమా నారాయణరెడ్డి, సీతాపతి, సుధాకర్, కో ఆప్షన్ సభ్యులు అన్వర్ భాష, తదితరులు పాల్గొన్నారు.

పాకాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టీల్ ప్లేట్స్ పంపిణీ

పాకాల, ఆగస్ట్ 4,మనం న్యూస్: పాకాల ప్లాటినం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం మోగరాల ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 200 స్టీల్ ప్లేట్స్ అందించారు. విద్యార్థులు మధ్యాహ్నం భోజనం చేయడానికి అనుకూలంగా ఉంటాయనే ఆలోచనతో లయన్ కె ఎన్ తులసీ రామన్ ఇందుకు పూనుకున్నారు. ఎంతో గొప్ప మనసుతో 20 వేల రూపాయలు వెచ్చించి వీటిని కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సుమలత మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలను కొనియాడారు. తనవంతు సాయం అందించడంలో ముందుగా నిలచే లయన్ కె ఎన్ తులసీ రామన్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జీఎంటి మెంబర్ అర్‌వి ప్రసాద్, డిసీలు కెయస్ మస్తాన్, జి.రామయ్య, కొత్తకోట ప్రధానోపాధ్యాయులు గోపి, ఉపాధ్యాయులు, బాల రాజు, గణపతి, రామమూర్తి, ప్రబోధిని, జ్యోతి వెంకట రత్నం, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఆడికృత్తిక ఉత్సవాలను విజయవంతం చేద్దాం

- ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి
- సామాన్య భక్తులకు సులభ దర్శనం కల్పించాలి
- నిరంతరాయంగా భోజనం వసతి ఏర్పాటు చేయాలి
- సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి ఆదేశం

పాకాల, ఆగస్ట్ 4,మనం న్యూస్:పాకాల మండలం ఊట్లవారిపల్లిలోని శ్రీ వల్లీ దేవసేన శ్రీసుబ్రమణ్య స్వామి వారి 75వ ఆడికృతిక వార్షిక బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ మహాసముద్రం పట్టాభిరెడ్డి, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకు జరిగే ఆడికృత్తిక ఉత్సవాలను కలసి కట్టుగా పనిచేసి విజయవంతం చేయాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలన్నారు. సామాన్య భక్తులకు ఇబ్బంది కలుగకుండా పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని, ఆలయం చుట్టూ తక్కువ స్థలం ఉన్నందున ఎంతటి వారినైనా వాహనాలతో ఆలయం వద్దకు అనుమతించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఊట్లవారిపల్లి నుంచి ఆలయం వద్దకు వచ్చే ప్రధాన రహదారిపై ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఊట్లవారిపల్లి నుంచి ఆలయం వద్దకు వచ్చే ప్రధాన రహదారిపై రైల్వే ట్రాక్ ఉన్నందున నిరంతరాయంగా పోలీసు సిబ్బంది అక్కడ నిలబడి అనౌన్స్ మెంట్ చేస్తుండాలని చెప్పారు. దామలచెరువు మార్గంలో రెండు, పాకాల మార్గంలో రెండు పార్కింగ్

స్థలాలను ఏర్పాటు చేసి వాహనాలు ఆలయం వద్దకు రాకుండా కట్టడి చేయాలని సూచించారు. చంద్రగిరి డి.ఎస్.పి యశ్వంత్ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల నుంచి సిబ్బందిని ఆలయం వద్ద భద్రత ఏర్పాటు చేయాలన్నారు. కొండపైన స్వామి వారి గర్భాలయంలో ఎక్కువ మంది నిలబడే అవకాశం లేనందున దశల వారీగా భక్తులను ఆలయంలోనికి అనుమతించి తొక్కిస లాట లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని పాకాల సి.ఐ ఓబులే¨ుకు సూచించారు. విద్యుత్ సరఫరాలో ఎక్కడా అంతరాయం కలుగకుండా ముందస్తుగా జనరేటర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. భక్తులకు నిత్య అన్న ప్రసాదాలు వితరణ చేయాలన్నారు. పాకాల తహశీల్దార్,ఎంపీడీఓలతో పాటు మండలంలో పనిచేసే వి.ఆర్.ఓలు,సచివాలయం సిబ్బంది మొత్తం ఆలయం వద్ద భక్తులకు సేవలు అందించాలి చెప్పారు. పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా,రోడ్లు భవనాలు శాఖలకు చెందిన ఇంజనీరింగ్ అధికారులు సైతం ఆలయం వద్ద అందుబాటులో ఉండాలన్నారు. ఉత్స వాలు జరిగే అన్ని రోజులు భక్తులకు నిరంతరం ప్రసాదాలను పంపిణీ చేయాలన్నారు. ప్రముఖులు, సామాన్య భక్తులు కూడా పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

మాస్టర్ ప్లాన్ రద్దుకు నిరంతర పోరాటం

- ఎస్వీయూ విద్యార్థి సంఘాల ఐక్యవేదిక

తిరుపతి, ఆగస్టు 4, మనం న్యూస్: ఎస్వి యూనివర్సిటీ లోమాస్టర్ ప్లాన్ ప్రతిపాదనను విరమించుకునే వరకు ఆందోళనలు నిర్వహిస్తామని ఎస్వీయూ ఐక్యవేదిక నాయకులు శుక్రవారం జరిగిన విద్యార్థి సంఘాల సమావేశం సందర్భంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఎస్వీయూ విద్యార్థి సంఘాల ఐక్యవేదిక నాయకులు మాధవ్, ఆర్.కె.నాయుడు, ఆనందగౌడ్, అక్కులప్పనాయక్, శేషాద్రి నాయుడు, మల్లికార్జున,సుందర్,శివశంకర్ నాయక్, నాగేంద్ర, మహేంద్ర నాయక్, తదితరులు మాట్లాడుతూ.. ఎస్వీయూని పరిరక్షించుకోవడం కోసం ఎస్వీయూ పూర్వ విద్యార్థి ,రాష్ట్ర ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని రేపు కలిసి వినతిపత్రం అందజేస్తున్నామని తెలిపారు. ఈ నెల 7వ తేదీ న పూర్వ విద్యార్థులను, అధ్యాపకులను కలిసి ఉద్య మానికి మద్దతు కోరుతామని ఈ నెల 8 న యూనివర్సిటీలో విద్యార్థులతో సంతకాల సేకరణ, 9వ తేదీన అర్థనగ్న ప్రదర్శన 10వ తేదీన అంబేద్కర్ విగ్రహం ముందు నల్ల రిబ్బన్లతో మౌన ప్రదర్శన 11వ తేదీన కలెక్టరేట్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా చేయాలని నిర్ణయించామని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు అక్బర్, అశోక్, ఉరుకుందు, చంద్రశేఖర్ నాయక్, రవి, పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ జూనియర్ కాలేజ్ గుర్తింపుని రద్దు చేయాలి

- ఎస్ఆర్ జూనియర్ కాలేజ్‌లో విద్యార్థిని కె.గీతాంజలి ఆత్మహత్య

తిరుపతి, ఆగస్టు 4, మనం న్యూస్: స్థానిక తిరుపతి, శ్రీనివాసపురం లోని ఎస్ఆర్ జూనియర్ కాలేజ్ ముందు టిఎన్ఎస్ఎఫ్, ఏఐఎస్ఎఫ్ అద్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్, జిల్లా కార్యదర్శి బండి చలపతి, మాట్లాడుతు నిన్న రాత్రి ఎస్ఆర్ జూనియర్ కాలేజ్ లో కే.గీతంజలి అనే విద్యార్థిని ఇంటర్ చదువుతున్నది, హోమ్ సిక్ సెలవులుకు వెళ్లి నిన్న ఉదయం కాలేజ్‌కి చేరుకోగానే కాలేజ్ యాజమాన్యం వారు విద్యార్థిన్ని, విద్యార్థిని తల్లిని గేట్ దగ్గర ఉంచి మొత్తం ఫీజ్ చెలిస్తే నే కాలేజ్ లోపలికి రానిస్తామని చెప్పడం తో సాయంత్రం వరకు విద్యార్థిని బయట గేట్ దగ్గరే ఉందని చుసిన కాలేజ్ ప్రిన్సిపాల్ ఇప్పటికే ఎలాగో లోపలికి రానిస్తున్నం రేపు సాయంత్రం లోపు ఫీజ్ కట్టక పోతే హాస్టల్ నుంచి తరిమెస్తం అని ధబాయించి హాస్టల్ కి పంపించారు, మనస్థాపనికి చెందిన విద్యార్థిని ఏడుస్తూ లోపల ఉనిందని తోటి విద్యార్థులు వోడారుస్తున్న సహనం కోల్పోయి, ఫీజ్‌ల కోసం యాజమాన్యం పెట్టె ఒత్తిడిని తట్టుకోలేక స్టడీ హాల్‌లో రూమ్‌లో ఎవరు లేని సమయంలో ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఇంత జరుగుతున్న యాజమాన్యం వారు చూస్తూ వున్నారు, కనీసం తల్లి తండ్రులకి కూడా సమాచారం ఇవ్వకుండా బాడీని తీసి హాస్పిటల్‌కి తరలించి ఈ రోజు ఉదయం తమ తప్పు ఏమి లేనట్లుగా వ్యవహరించడం తో కళాశాల ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి, తిరుపతి ఆర్ఐఓ గారిని పిలిపించి

నోటీసు లు ఇచ్చి, ఎటువంటి అనుమతులు లేకుండా, విద్య హక్కు చట్టానికి వ్యతిరేకంగా నడుపుతున్న ఈ కాలేజ్ లో నాణ్యమైన అధ్యాపక బృందం లేదని లైబ్రరీ, ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే ఎమర్జెన్సీ తలుపులు కూడా లేవని వినతిపత్రం ఇచ్చి రెండు రోజుల్లో కాలేజ్ ని మూసి వేసి, అక్కడ చదివే విద్యార్థులని వేరేయ్ కాలేజ్ కి పోయే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు, ఎస్ఆర్ జూనియర్ కాలేజ్ ని మూసి వేసే వరకు రోజు వారి కార్యక్రమంలు కళాశాల ముందు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నగర అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ ఏఐఎస్ఎఫ్ నాయకులు నవీన్, వినయ్, సుబ్బు, హరి, శంకర్, తేజ, సాయి పాల్గొన్నారు.

సర్వ జనులకు అందుబాటులో ఓపెన్ స్కూల్

- సామాజిక సేవతో కూడినది సార్వత్రిక విద్య
- నియత విద్యకు సార్వత్రిక విద్య సమాంతరం
- ఓపెన్ స్కూల్ ధృవీకరణ పత్రాలు డిజీ లాకర్‌లో రాబోతున్నాయి

తిరుపతి, ఆగస్టు 4, మనం న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ ఓపెన్ స్కూల్ ను ప్రభుత్వం సర్వజనులకు అందుబాటులోకి తీసుకువచ్చిందని తిరుపతి, చిత్తూరు, నెల్లూరు జిల్లాల రాష్ట్ర సమన్వయ కర్త పైడాల రవీంద్రనాథ్ అన్నారు. తిరుపతి జిల్లాలోని ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రాల సమన్వయ కర్తలకు తిరుపతిలోని యస్వి క్యాంపస్ పాఠశాలలో శుక్రవారం అడ్మిషన్ ప్రక్రియకు సంబందించి ఒక రోజు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పరిచయ కార్యక్రమం నిర్వహించారు. కరపత్రాలను ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ నందు 10 వ తరగతి 2008-09 విద్యా సంవత్సరం నుంచి ప్రవేశ పెట్టినట్టు చెప్పారు. ప్రవేశాలు పూర్తిగా ఆన్ లైన్ ప్రక్రియతో కూడి నదిగా తెలిపారు. ప్రవేశ సమయంలో చాలా జాగ్రత్తగా వివరాలను పొందుపరచాలని సూచించారు. ఓపెన్ స్కూల్ వ్యవస్థ నందు 5 సబ్ జెక్టులు మాత్రమే వుంటాయని, 6 సబ్జెక్టును ఆప్షనల్‌గా ఎంచుకో వచ్చని, విద్యార్థులు తమకు నచ్చిన మాధ్యమంలో పరీక్ష రాయవచ్చునని వివరించారు. పదవ తరగతిలో ప్రవేశం పొందగోరు వారి తల్లిదండ్రుల పేర్లు, పుట్టిన తేదీ, ఆధార్ కార్డు వంటి వివరాలు తప్పక నమోదు చేయాలని సూచించారు. భవిష్యత్తులో సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అధ్యయన కేంద్రాల సమన్వయ కర్తలపైన వుందన్నారు. టిఓసి విధానాన్ని గురించి వివరించారు. ప్రత్యేక ప్రతిభావం తుల ప్రవేశాలు చేసే విధానం గురించి పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ విద్యను 2010-11 విద్యా సంవత్సరం నుంచి ఓపెన్ స్కూల్ విధానంలో ప్రవేశ పెట్టబడిందని, ఇందులోని గ్రూపులను గురించి కూలంకషంగా చర్చించారు. ఇందులో వెసులుబాటు అవకాశాలను వివరించారు.

ప్రవేశ సమయంలో విద్యార్థి ఫోటో మరియు సంతకాన్ని అప్ లోడ్ చేయాలని కోరారు.ప్రవేశాల ప్రక్రియ పూర్తి అయిన అనంతరం 30 పిసిపి తరగతులు నిర్వహించాలని,3 ట్యూటర్ మార్కడ్ అసైన్మెంట్ లు,2 ప్రిపరేటరీ పరీక్షలు రాయించాలని తెలియజేశారు.విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు అందజేస్తున్నట్టు చెప్పారు. ఇది పూర్తిగా సామాజిక సేవా కార్యక్రమంగా ఆయన అభిప్రాయపడ్డారు. సార్వత్రిక విద్య రెగ్యులర్ విద్యతో సమానమైనదిగా పేర్కొన్నారు. ఇందులో వృత్తి విద్యా కోర్సులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఇకనుంచి ధృవీకరణ పత్రాలు డిజీ లాకర్‌లో రాబోతున్నట్టు, ఈ జ్ఞాన ధార యూట్యూబ్ చానల్ ద్వారా పాఠ్యాంశాలు వీక్షించే అవకాశం కల్పించినట్లు తెలియజేశారు.ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి వి.శేఖర్, తిరుపతి జిల్లా అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్‌స యం. ఆనంద రెడ్డి, తిరుపతి జిల్లాలో అధ్యయన కేంద్రాల సమన్వయ కర్తలు, డీఈవో కార్యాలయ సిబ్బంది ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

కాటన్ మిల్లు పునరుద్ధరించండి

- కేంద్ర జౌలిశాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో తిరుపతి ఎంపీ గురుమూర్తి భేటి

తిరుపతి, ఆగస్టు 4, మనం న్యూస్: తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి నేడు కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖామాత్యులు పీయూష్ గోయల్‌తో సదరు మంత్రిత్వ కార్యాలయంలో భేటీ అయ్యారు. ఈ భేటీలో తిరుపతి కాటన్ మిల్లుతో పాటుగా హస్తకళల సేవా కేంద్రం ఏర్పాటు గూర్చి చర్చించారు. గతంలో జౌళి మంత్రిత్వ శాఖ కాటన్ మిల్లు పునరుద్ధరణ గూర్చి సమాధానం ఇస్తూ ఆర్థిక మంత్రిత్వ శాఖకి సంబందించిన నీతీ ఆయోగ్, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ విభాగంతో సంప్రదించి పునరుద్ధరణకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తామని తెలియజేసారని అందుకు సంబందించిన ఉత్తర ప్రత్యుత్తరాలు ఆయనకి చూపిస్తూ దారిద్ర్య రేఖకు దిగువన నివసిస్తున్న సుమారు 1000 కుటుంబాలకు ఈ మిల్లు జీవనోపాధిని కల్పిస్తున్నదని దయచేసి మిల్లు పునరుద్ధరణకు సహకరించాలని కోరగా అనంతరం నీతీ ఆయోగ్, పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ నుండి సమాధానం వచ్చిన పిదప దేశం లోని మొత్తం 23 కాటన్ మిల్లుల గూర్చి నిర్ణయం తీసుకొంటామని ఉద్యోగులకి పెండింగ్ లో ఉన్న జీతాలని కూడా ఇస్తామని చెప్పారని ఎంపీ తెలియజేసారు. అలాగే తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గంలో కలంకారీ వంటి పురాతన ప్రసిద్ధ హస్తకళలను ప్రోత్సహించడం కోసం తిరుపతిలో హస్తకళల సేవా కేంద్రం ఏర్పాటు చేయాలని, హస్తకళలు మార్కెట్ చేసేందుకు తిరుపతిలో మంచి అవకాశం ఉన్నందున ప్రాధాన్యతా ప్రాతిపదికన తమ ప్రతిపాదనలను పరిశీలించవలసిందిగా ఆయనను కోరగా సూనుకూలంగా స్పందించారని పరిశీలించి నిర్ణయం తీసుకొంటామని తెలియజేసారు.

పిఇఎస్ ఆసుపత్రి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు

కుప్పం, ఆగస్టు 4, మనం న్యూస్ : ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా పి. ఇ.ఎస్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో శుక్రవారం కుప్పం పట్టణం నందు ర్యాలీ నిర్వహించినట్లు ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. సుబ్రహ్మణ్యం తెలియజేసారు. ఈ ర్యాలీ నందు పిఇఎస్. ఆసుపత్రి నర్సింగ్ కళాశాల విద్యార్థులు కమ్యూనిటీ మెడిసిన్ విభాగం వైద్యులు మరియు కుప్పం లయన్స్ క్లబ్ సభ్యులు, సేవ్ ది చిల్డ్రన్ ఎన్.జి.ఓ సభ్యులు పాల్గొని తల్లిపాల ఆవశ్యకతపై ప్లేకార్డులు చేతబూని నినాదాలు చేస్తూ ప్రజలకు గొప్ప సందేశాన్ని తెలియజేసారు. అలాగే బస్టాండ్ కూడలి నందు మానవహారంగా ఏర్పడి తల్లిపాలు ఇవ్వడం వలన శిశువుకు కలిగే లాభాల గురుంచి తెలియజేసారు. ఈ సందర్భంగా నర్సింగ్ కళాశాల విద్యార్థులచే నాట్య ప్రదర్శన ద్వారా తల్లిపాల ఆవశ్యకతను తెలియజేసారు. ప్రతి తల్లి మరియు శ్రామిక మహిళా తమబిడ్డలకు పుట్టినప్పటినుండి కనీసం 6 నెలల వరకు తల్లిపాలు తప్పక ఇవ్వాలని అలాగే శ్రామిక మహిళలు పనిచేయు ప్రదేశాలలో ప్రత్యేక స్థలం ఏర్పాటు చేసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో చిన్నపిల్లలు విభాగాధిపతి డా. రాజేంద్ర నాయుడు, ప్రొఫెసర్ డా. హరీష్ చంద్ర మరియు వైద్యులు కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ప్రొఫెసర్ డా. అనిల్ రాజ్ , డా. విగ్నేష్ డా.మహేష్ మరియు వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు, లయన్స్ క్లబ్ రీజియన్ చైర్ పర్సన్ డా.మహేష్, సెల్వం, సేవ్‌దీచిల్డ్రన్ ఎన్.జి. ఓ.అసిస్టెంట్ మేనేజర్ దేవేంద్రప్ప, మహేష్ పాల్గొన్నారు.

సభకు తరలివెళ్లిన టిడిపి నాయకులు

బంగారుపాలెం, ఆగస్టు 4, మనం న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం రోడ్ల షో సభకు భారీ బహిరంగ సభలో విచ్చేసిన సందర్భంగా బంగారుపాలెం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్ పి జయ ప్రకాష్ వారి ఆధ్వర్యంలో బంగారుపాలెం నుండి జై తెలుగుదేశం జై జై తెలుగుదేశం అంటూ నినాదాలు చేస్తూ బాన సంచులు తెలుస్తూ నలగంపల్లి నుండి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మండల ఉపాధ్యక్షులు జనార్దన్ గౌడ్. జెసిపి శివ. తగవారిపల్లి వైసర్పంచి లోకాన నాయుడు. మాజీ సింగల్ గుండా అధ్యక్షులు హేమచంద్ర నాయుడు. మాజీ సింగల్ విండో అధ్యక్షులు నాగరాజు నాయుడు . రఘు. చంద్రశేఖరు. కవి. కమలా రెడ్డి.పూతలపట్టు మహిళా అధ్యక్షురాలు లగడపాటి కృష్ణ కుమారి. తెలుగు యువత రమేష్. గిరిబాబు. వంశీ నాయుడు. అశోక్ నాయుడు. రాధిక. దేవా. పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా నలగంపల్లి నుండి పూతలపట్టు ఓవర్ బ్రిడ్జి వరకు వాహనాలు బస్సులతో దివ్య చక్రవాహనాలతో దాదాపు 100 వాహనాలతో తరలి వెళ్లారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రోడ్‌షోలో సభలో పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఎంబియులో విద్యార్థులకు వైద్య పరీక్షలు

- ఎమ్మెల్యే చెవిరెడ్డి సహకారం

చంద్రగిరి, ఆగస్టు 4, మనం న్యూస్ : ఎరంగంపేట మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో పారామెడికల్ కళాశాల నర్సింగ్ కళాశాల సంయుక్తంగా వైద్య శిబిరం. స్థానిక శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సహకారంతో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. శుక్రవారం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పాల్గొని వైద్య శిబిరాన్ని సందర్శించారు.ఈ క్రమంలో ఎంబియు వైస్ ఛాన్సలర్ ఆచార్య నాగరాజ రామారావు, ఎంపీడీవో రమేష్ బాబు, ఎంపీపీ మావిలి రెడ్డి హేమేంద్ర కుమార్ రెడ్డి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మధుమేహం మరియు రక్త పరీక్షలు గుండె, లివర్, కిడ్నీ, యూరియన్, సీజన్ వచ్చే వ్యాధులకు అధ్యాపకులు, విద్యార్థులకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ సుమారు వెయ్యి మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారని వెల్లడించారు. ఆరోగ్యమే మహాభాగ్యం ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా సాధించవచ్చునని డాక్టర్ మోహన్ బాబు తెలిపారని వెల్లడించారు. వారి ఆదేశాల మేరకు మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో ప్రతి నెల వైద్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంబియు రిజిస్ట్రార్ డాక్టర్ కె పార్థసారథి, పారామెడికల్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పవన్ ఎందుకు యాత్ర చేస్తున్నాడో?

(మొదటిపేజీ తరువాయి)

ప్రజలకు ఉపయోగపడే ప్రయత్నం చేస్తే వారు పట్టించుకునేవారు అనుకుంటాను. ఏపీ అభివృద్ధి టీడీపీ నేతలకు కనిపించడం లేదా?. రాష్ట్రంలో గత నాలుగేళ్లలో ఎంత అభివృద్ధి జరిగిందో అందరికీ తెలుసు. ఏడాది కాలంలో భోగాపురం ఎయిర్‌పోర్టు, మూలపేట ఎయిర్ పోర్టు, రహేజా మాల్ నిర్మాణ పనులు టీడీపీ నేతలకు కనిపించడం లేదా?. గతంలో టీడీపీ అధినేత చంద్రబాబు ఏపని చేసినా శిలా ఫలకం వేసి వదిలేశారు. కానీ, నిర్ణీత కాలంలో ప్రతీ పని పూర్తి చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశిస్తారు. విశాఖ అభివృద్ధితో పాటు ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల విషయంపై కూడా అధికారులతో చర్చించినట్టు వెల్లడించారు.

తూర్పుపల్లి గ్రామంలో స్మశానానికి స్థలం కేటాయింపు

- చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చొరవతో మౌళిక వసతులు కల్పన

చంద్రగిరి, ఆగస్టు 4, మనం న్యూస్: చంద్రగిరి మండలం పనపాకం పంచాయితి తూర్పుపల్లి గ్రామంలో స్మశాన స్థలంలేక గ్రామస్తులు తమ భూములలోనే చనిపోయిన వారిని ఖణనం చేసేవారు. గ్రామంలో స్మశాన స్థలం కేటాయించి మౌలిక వసతులను కల్పించాలని స్థానిక శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి,చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి లకు తెలియజేశామన్నారు.వెంటనే చెవిరెడ్డి మోహిత్ రెడ్డి స్మశాన సమస్యను పరిష్కరించాలని తాశిల్దార్ శిరీషని కోరారు. దీంతో తాసిల్దార్ రెవెన్యూ సిబ్బందిని స్థలం కేటాయించమని ఆదేశించారు. శుక్రవారం ఉదయం చంద్రగిరి ఎంపీపీ హేమేంద్ర కుమార్‌రెడ్డి, చంద్రగిరి దక్షిణ మండల అధ్యక్షులు అగరాల దేవారెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటరత్నం, పంచాయతీ అధ్యక్షులు పానేటి చెంగల్రాయలు, తదితరులు గ్రామంలోకి వచ్చి గ్రామస్తుల సహకారంతో స్మశాన స్థలానికి దారి ఏర్పాటు చేసి,జంగిల్ క్లీనింగ్ చేశారు.అదేవిధంగా 10 సెంట్లు భూమి స్మశానానికి కేటాయిస్తూ బౌండరీ ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ చాలా రోజుల నుంచి స్మశాన సమస్య ఉండేదని అది నేటికి పరిష్కారం అయిందని అన్నారు. గ్రామంలో అండర్ డ్రైనేజీ తోపాటు సిసి రోడ్లను ఏర్పాటు చేశామన్నారు.మీ గ్రామంలో ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తేవాలని తాము,ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,చెవిరెడ్డి మోహిత్ రెడ్డిల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామన్నారు. మీరందరూ రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి అభ్యర్థి మోహిత్ రెడ్డిని గెలిపించాలని గ్రామస్తులను ఎంపీపీ కోరారు.ఈకార్యక్రమంలో వైఎస్సార్ సిపి నాయకులు కసాగోపాల్, గేనే నాగ భూషణం, కె.దామోదర్ (చిట్టి) కె. గోపి, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు సభకు మండల నాయకులు

రామసముద్రం, ఆగస్టు 4, మనం న్యూస్: రాష్ట్ర అభివృద్ధి టీడీపీతోనే అభివృద్ధి చెందుతుంది అని టిడిపి పార్టీ మండల యువనాయకులు విజయగౌడ్ పేర్కొన్నారు .ఉమ్మడి చిత్తూరు జిల్లాలో సాగునీతి ప్రాజెక్ట్ లు మరియు బిందు సెద్యం పై రైతులు సమస్యల పరిశీలన కు విచ్చేసిన చంద్రబాబు నాయుడును మండల పార్టీ అధ్యక్షులు విజయగౌడు శుక్రవారం తన అనుచరులతో కలిసి బాబు వెంట పాల్గొన్నారు. మదనపల్లి నియోజకవర్గం టిడిపి అధినేతకు స్వాగ్గతం పలికారు. టిడిపి పార్టీ అధినేత చంద్రబాబుకు అపార అనుభవం, ఆయనకు ఉన్న దీర్ఘ దృష్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పటంలో నడి పించేందుకు దోహద పడుతుందాన్నారు. ప్రభుత్వ వైఫల్యాలే, టిడిపి పార్టీ విజయానికి రాబోయే ఎన్నికలు దోహద పడతాయాన్నారు. మదనపల్లి నియోజిక వర్గంలో అభ్యర్థి ఎవరైనా రాబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీ తో గెలుస్తారన్నారు. ఈ కార్యక్రమానికి మండలం టిడిపి నాయకులు శ్రీ నివాస్ గౌడు, రెడ్డివారి ప్రదీప్ గౌడు, మైనారిటీ నాయకులుఅన్సర్ భాష, ఒంటెల అల్తాఫ్ భాష, మాజీ జడ్ పిటిసి శివశంకర, మాజీసర్పంచ్ రెడ్డిశేఖర్, రఘునాథ్ రెడ్డి, రాజేష్, కోవా కృష్ణా, టీ స్టాల్ కిట్టు, సలీమ్, వేణు, రామచంద్ర, గోపాల కృష్ణా, శివ, చంద్రప్ప, గంగప్ప మరియు పార్టీ నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.

టిడిప కార్యకర్తలపై వైసిపి రౌడీ మూకల రాళ్ళదాడి హేయమైన చర్య

- మదనపల్లి ఏఎంసీ మాజీ చైర్మన్ రాటకొండ గుర్రప్ప నాయుడు

మదనపల్లి, ఆగస్టు 4, మనం న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యుద్ధభేరి పేరుతో చేపడుతున్న యాత్రకు తంబళ్లపల్లి నియోజకవర్గంలోని అంగళ్లులో కార్యకర్తలపై వైసీపీ ఎమ్మెల్యే ద్వారక నాథరెడ్డి, నాయకుల అండతో రౌడీ మూకలు దాడి చేయడం హేయమైన చర్యగా మదనపల్లి ఏఎంసీ మాజీ చైర్మన్ రాటకొండ గుర్రప్ప నాయుడు ఖండించారు. హంద్రీ నీవా కాలువలను వైస్సార్సీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంపై పరిశీలనకు తంబళ్ళపల్లెకు వచ్చిన ప్రతిపక్షనాయకుడు చంద్రబాబు మీద రాయి విసరడం,కార్యకర్తలపై దాడులకు తెగబడుతున్న వైస్సార్సీపీ వారి దుందుడుకు చర్యలను తీవ్రంగా ఖండించుచున్నామన్నారు.ఇలాంటి చర్యలు ప్రజాస్వామిక విధానాలకు విరుద్ధమని ఇలాంటి విధానాన్ని ప్రజాస్వామ్య వాదులు హర్షించరన్నారు. పోలీసు వ్యవస్థ సైతం అధికార పార్టీ నాయకులకు ఇది రాజ్యాంగ వ్యతిరేక విధానం అన్నారు. తెలుగుదేశం పార్టీ వస్తున్న ప్రజాదరణ చూసి అధికార పార్టీకి వెన్నులో వణుకు పుడుతొందని వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం తద్యమని ఆయన జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో గుర్రప్ప నాయుడు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్కూళ్లకు శ్రీసిటీ రాకవర్త్ పరిశ్రమ వితరణ

- 1.5 లక్షల విలువైన 25 పెడస్టల్ క్యాబినెట్స్ పంపిణీ

శ్రీసిటీ, ఆగస్టు 4, మనం న్యూస్: శ్రీసిటీ ఫౌండేషన్ చొరవతో తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా శ్రీసిటీలోని రాకవర్త్ పరిశ్రమ పరిసర 3 ప్రభుత్వ స్కూళ్లకు 1.5 లక్షల రూపాయల విలువ చేసే 25 పెడస్టల్ క్యాబినెట్స్ (ఆఫీస్ డాకుమెంట్స్, వస్తువులు భద్రపరిచే ర్యాకులు) వితరణ ఇచ్చారు. ఇందులో ఇరుగుళం జడ్పి హైస్కూల్‌కు 11 మాదనపాలెం జడ్పి హైస్కూల్‌కు 11, చెరివి ప్రాథమిక పాఠశాలకు 5 ర్యాకులు పంపిణీ చేశారు. శుక్రవారం ఉదయం రాకవర్త్ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీరామ్ రాయన, శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) రమేష్ కుమార్, ఇతర రాకవర్త్, శ్రీసిటీ ఫౌండేషన్ ప్రతినిధులుపై మూడుస్కూళ్లను సందర్శించి, వితరణ సామాగ్రిని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులుకు అంద చేశారు. శ్రీసిటీ ఫౌండేషన్ సహకారంతో ఈ ప్రాంతంలో విద్యా వసతుల మెరుగుదలకు మరిన్ని కార్యక్రమాలు చేపడతామంటూ శ్రీరామ్ రాయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. వితరణ పట్ల సంతోషం వ్యక్తం చేసిన స్కూల్ ఉపాధ్యాయ బృందం, ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులు, విద్యా ప్రమాణాల పెంపుకు శ్రీసిటీ ఫౌండేషన్, పరిశ్రమల యాజమాన్యాలు అన్ని విధాలా అందిస్తున్న చేయూతను ప్రశంసించారు.

ఎస్వీ గో సంరక్షణ ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళం

తిరుమల,ఆగస్ట్ 4, మనం న్యూస్: ఒడిశాకు చెందిన శివం కాండేవ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.10 లక్షలు శ్రీ వేంకటేశ్వర గో సంరక్షణట్రస్టుకు విరాళంగా అందించారు. తిరుమల అన్నమయ్య భవనంలో శుక్రవారం ఉదయం సంస్థ ప్రతినిధి తిరుపతికి చెందిన వై. రాఘవేంద్ర ఈ విరాళం డిడిని ఈవో ఏవి. ధర్మారెడ్డికి అందచేశారు.

మిషన్ ఇంద్రధనస్సు ప్రోగ్రాం విజయవంతం చేయండి

పూతలపట్టు, ఆగస్టు 4, మనం న్యూస్ : మిషన్ ఇంద్రధనస్సు ప్రోగ్రామ్ విజయవంతం చేయాలని డాక్టర్ ప్రవీణ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ఆదేశాల మేరకు పూతలపట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం మండల టాస్క్ ఫోర్స్ సమావేశం డాక్టర్ ప్రవీణ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 7వ నుంచి 12 వ తేదీ వరకు మొదటి దశ మిషన్ ఇంద్ర ధనస్సు ప్రోగ్రామ్ రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని కోరారు. దీని ముఖ్య ఉద్దేశ్యం వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో వేసుకో కుండా బయట పూర్లకు వెళ్లిన పిల్లలను, ఇప్పటి వరకూ పూర్తిగా టీకాలు వేసుకోనీ పిల్లలను గుర్తించి వారికి ఈనెల 7వ తేదీ నుంచి 12 వ తేదీ వరకు జరిగే మొదటి దశలో ఇంటికే వెళ్లి అన్ని రకాల వ్యాధి నిరోధక టీకాలను వేయాలని సూచించారు. అదే విధంగా ఈ నెల 10వ తేదీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే జాతీయ నులి పురుగులు నిర్మూలన కార్య క్రమం కింద అందరికీ ఆల్బెండజాల్ మాత్రలు మింగించాలని కోరారు. దీనికి అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సహకరించాలని కోరారు. కమ్యూనిటీ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్, శ్రీనివాస్ మూర్తి రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు, వాలంటీర్లు అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్, సచివా లయంల హెల్త్ సెక్రటరీస్, ఏఎన్ఎంలో సూపర్ వైసర్స్ పాల్గొన్నారు.

పర్యావరణాన్ని రక్షించడం మన అందరి బాధ్యత

కుప్పం, ఆగస్టు 4, మనం న్యూస్ : ఆజాద్‌కి అమృత్ మహోత్సవంలో భాగంగా కుప్పం ఇంజనీరింగ్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగ ఆధ్వర్యంలో మేరీ మాతి మేర దేశ్ అనే నినాదంతో మొక్కలు నాటే కార్యక్రమంను తంబీగాని పల్లి పాఠశాల పరిసరాలలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమమునకు తంబీగానీపల్లి 5 వార్డు ఇంచార్జి మనోహర్ పాఠశాల హెడ్మాస్టర్ లోకేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మనోహర్ మాట్లాడుతూ పర్యా వరణాన్ని రక్షించడానికి మరియు మానవ జీవనసైలిని మెరు గుపరచడంలో మొక్కలు ప్రధాన పాత్ర పోషిస్తుందని విద్యార్థులకు తెలియజేశారు. పర్యవరణానికి అనుకూల పద్ధతులు వివిధ పదార్థాలవియోగం నీరు మరియు విద్యుత్ వంటి వనరులను కాపాడడం ద్వారా మానవ జీవనశైలిని మెరుగు పరుచుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ అధికారులు మాధవన్, గంగాధర్, వాలంటీర్లు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు

ధైర్యం ఉంటే రండి.. చూసుకుందాం

చిత్తూరు, ఆగస్టు 4 (మనం న్యూస్): తెలుగుదేశం పార్టీ కార్యకర్తల జోలికి వస్తే ఎవరినీ వదిలిపెట్టబోమని, పుంగనూరుకు వెళ్తున్నా. అక్కడ పుడింగి సంగతి తేలుస్తానని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ సీఎం చంద్రబాబునాయుడు హెచ్చరించారు. పోలీసుల అండతో వైసీపీ నేతలు రాజకీయం చేస్తున్నారని చంద్రబాబు తీవ్రస్థాయిలో మండిప డ్డారు. ఈ సందర్భంగా కురబలకోటలో బాబు మాట్లాడు తూ.. వైసీపీ శ్రేణుల రాళ్ల దాడిలో గాయపడిన టీడీపీ కార్య కర్తలకు చికిత్స చేయించాలని టీడీపీ నేతలకు సూచించారు. ఇక్కడ ఒక రావణాసురుడు ఉన్నాడని, ఒళ్లు దగ్గర పెట్టుకో వాలని హెచ్చరిస్తున్నానన్నారు. 'పులివెందులకే వెళ్లాను. ఇక్కడికి రాకూడదా?' అంటూ ప్రశ్నించారు. తానూ చిత్తూరు జిల్లాలోనే పుట్టానన్నారు. టీడీపీ కార్యాకర్తలపై దాడులు చేస్తుంటే పోలీసులు చోద్యం చూశారని మండిపడ్డారు. తాను బాంబులకే భయపడలేదని.. రాళ్లకు భయపడతానా? అని అన్నారు. వైసీపీ శ్రేణులు రాళ్లదాడి చేయడంతో ఎన్ఎస్జీ బలగాలు చంద్రబాబుకు రక్షణగా నిలబడ్డాయి. వైసీపీ దాడులకు తెగ బడిందంటూ టీడీపీ కార్యకర్తలు చంద్రబాబుకు గాయాలు చూపించారు. మంత్రి పెద్దిరెడ్డి పతనం అంగళ్లు నుంచే ప్రారంభమైందని, పెద్దిరెడ్డి ఈరోజు నుంచి రోజులు లెక్కపెట్టుకో అంటూ చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. చంద్ర బాబు మాట్లాడు తుండగానే టీడీపీ కార్యకర్తలపై వైసీపీ శ్రేణులు రాళ్లు రువ్వారు. కాగా అన్నమయ్య జిల్లాలో ఉద్రిక్తత లు కొనసాగుతున్నాయి. కురబలకోటలో టీడీపీ నేతలపై వైసీపీ కార్యకర్తలు రాళ్ల దాడి చేశారు. పోలీసులు పక్కనే ఉన్నా రాళ్ల దాడిని నిలువరిం చలేకపోయారు. అటు బస్టాండ్ వద్ద టీడీపీ నేతపై వైసీపీ గూండాలు దా డులకు తెగబడ్డాయి. చంద్రబాబు పర్యటనకు వెళుతున్న టీడీపీ కార్యకర్త వద్ద నుంచి జెండాలు లాక్కున్నారు. విచక్షణారహితంగా దాడి చేశారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు వైసీపీ గూండాల నుంచి టీడీపీ కార్యకర్తను కాపాడారు. వైసీపీకి ఓటమి భయం పట్టుకుందని చంద్రబాబు అన్నారు. కురబలకోట మండలం, అంగళ్లులో యుద్ధవాతావరణం నెలకొంది. చంద్రబాబు పర్యటనను అడ్డుకునేం దుకు వైసీపీ శ్రేణులు రోడ్డుపైకి

వచ్చి నిరసన, రాస్తారోకో చేపట్టారు. చంద్రబాబు అంగళ్లుకు వచ్చే సమయానికి వైసీపీ కార్యకర్తలు మరింత రెచ్చిపోయి టీడీపీ కార్యకర్తలపై రాళ్ల దాడికి దిగారు. ఈ ఘటనలో పలువురు గాయపడ్డారు. వైసీపీ కార్యకర్తలు టీడీపీ బ్యానర్లను తొలగించారు. అడ్డుకున్న టీడీపీ కార్యకర్తలపై దాడులు చేశారు. అన్నమయ్య జిల్లా పుంగనూరులో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రాజెక్టుల యాత్రకు వస్తున్న సందర్భంగా అడ్డుకునేందుకు వైఎస్ఆర్సీపీ నేతలు చేస్తున్న ప్రయత్నాల్లోఉద్రిక్తత ఏర్పడింది. అంగళ్లు గ్రామంలో పరిస్థితి అదుపు తప్పింది. రణరంగంలా మారిన అంగళ్లు గ్రామంలో టీడీపీ కార్యకర్తలపై పోలీసుల లాఠీఛార్జ్ చేశారు. చంద్రబాబుకు స్వాగతం పలకడానికి వెళ్తున్న టీడీపీ కార్యకర్తలపై వైసీపీ కార్యకర్తలు దాడులు చేశారు. పోలీసుల సమక్షంలోనే వైసీపీ కార్యకర్తల దాడులు చేశారు. టీడీపీ కార్యకర్తలు తిరగబడటంతో. ఉద్రిక్తత ఏర్పడింది. పోలీసులు టీడీపీ కార్యకర్తలపై లాఠీచార్జ్ చేశారు. పుంగనూరులో రెండు నీటి ప్రాజక్టులపై కోర్టు స్టే తెచ్చి నిలిపివేశారని.. అభివృద్ధి చేస్తే ఏమాత్రం సహించలేక ఇలాంటి పనులు చేశారని అందుకే చంద్రబాబు పర్యటనను అడ్డుకుంటామని వైసీపీ కార్యకర్తలు ప్రకటించారు. చంద్రబాబు గో బ్యాక్ అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ రోడ్లపై పెద్ద ఎత్తున గుమికూడారారు. పుంగనూరులో ప్రాజెక్టులు నిలిచిపోవడామికి కారణమైన చంద్రబాబును ఎట్టి పరిస్థితులలో ఇక్కడ అడుగుపెట్టినివ్వమని హెచ్చరించారు. పెద్దిరెడ్డి అరాచకాలకు, అవినీతి ప్రతీక ఆ ప్రాజెక్టులు అందుకే అడుకుని రైతులకు న్యాయం చేశామని.. రైతులకు పరిహారం ఇవ్వకుండా.. పెద్దిరెడ్డి దోచుకున్నారని మండిపడుతున్నారు. ప్రతిపక్ష నాయకుడి పర్యటనను అడ్డుకుంటామని వైసీపీనేతలు రోడ్డుపైకి పోలీసులు వారికే వతాసు పలుకుతున్నరాని.. టీడీపీ నేతలు మండిపడుతున్నారు. వైసీపీ నాయకుల దౌర్జన్యంకు భయపడే పరిస్థితి లేదని చంద్రబాబు స్పష్టం చేశారు. బంబులతోనే పోరాడిన వ్యక్తి నేను.. రాళ్ళు వేస్తే భయపడతానా..అని ప్రశ్నించారు. ధైర్యం ఉంటే తన ముందుకు రావాలని సవాల్ చేశారు. తాను కూడా నేను చిత్తూరు జిల్లాలోనే పుట్టా.. చిత్తూరు జిల్లాలోనే రాజకీయం చేశానన్నారు. జగన్ లాంటి రాజకీయాలు నేను ఎప్పుడూ చూడలేదని విమర్శించారు. పుంగనూరులో ఏ ప్రతిపక్ష పార్టీ నేత పర్యటించేందుకు ప్రయత్నించినా ఇదే పరిస్థితి ఉంటుంది. చివరికి ఇటీవలే కొత్త పార్టీ పెట్టుకున్న రామచంద్ర యాదవ్ అనే నేత తన అనుచరులతో ర్యాలీ నిర్వహించినా పోలీసులు అడ్డుకున్నారు. ఆయన ఇంటిపై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరులు పెద్ద ఎత్తున దాడి చేశారు. నష్టం చేశారు. ఇలాంటి దాడులు ప్రతిపక్ష నేతలపై పుంగనూరులో తరచూ జరుగుతూ ఉంటాయి. ఈ సారి చంద్రబాబు పర్యటననే అడ్డుకునేందుకు ఉద్రికత్తలు సృష్టించారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

బాధ్యులపై చర్యలు తీసుకుంటాం: చిత్తూరు ఎస్పీ

చిత్తూరు: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా చిత్తూరు జిల్లా పుంగనూరు వద్ద జరిగిన విధ్వంసంపై జిల్లా ఎస్పీ స్పందించారు. పుంగనూరు పరిసరాల్లో శుక్రవారం అమాన వీయ ఘటన జరిగిందన్నారు.'' పోలీసులపై టీడీపీ కార్యకర్తలు రాళ్ల తో దాడులు చేశారు. చంద్రబాబు బందోబస్తుకు వచ్చిన పోలీసులపై మద్యం సీసాలు, కర్రలతో దాడులకు పాల్పడ్డారు. అకారణంగా పోలీసులపై గంటన్నరపాటు రాళ్లదాడి చేశారు. దాడుల వేళ పోలీసులు సంయమనం పాటించారు. దాడులు నిరోధించేందుకు పోలీసులు యత్నించారు. బాష్పవాయువు కూడా ప్రయోగించారు. పోలీసు వాహనాలను అల్లరిమూక తగులబెట్టింది. దాడిలో 13 మంది పోలీ సులు, మరో 50 మందికి గాయాలయ్యాయి. గాయపడిన వారికి ఆ సుపత్రిలో చికిత్స అందిస్తున్నాం. ఘటనకు బాధ్యులైన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం. విధుల్లో ఉన్న పోలీసులపై దాడులు గర్హనీయం'' అని ఎస్పీ అన్నారు.

టీడీపీ కార్యకర్తలపై దాడి వైసీపీ నియంతృత్వానికి పరాకాష్ట: లోకేశ్

అమరావతి: మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాపాలు పండే రోజు వచ్చిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ వి మర్శించారు. పుంగనూరులో వైసీపీ గూండాలు రెచ్చిపోతుంటే పోలీ సులు ప్రేక్షక పాత్ర పోషించారని మండిపడ్డారు. టీడీపీ కార్యకర్తలపై దాడి వైసీపీ నియంతృత్వానికి పరాకాష్ట అని వ్యాఖ్యానించారు. పెద్దిరెడ్డి దోపిడీలను పక్కదారి పట్టించేందుకే పుంగనూరులో దాడులు చేశారని మండిపడ్డారు. జెడ్ ప్లస్ భద్రతతో ఉన్న ప్రతిపక్షనేత చంద్రబాబును అడ్డుకోవాలని ప్రయత్నించారంటే.. పెద్దిరెడ్డి ఎంత అభద్ర తా భావంతో ఉన్నారో అర్థం అవుతోందన్నారు. వైసీపీ అల్లరి మూకలు రాళ్లు రువ్వుతుంటే.. టీడీపీ కార్యకర్తలపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడం సిగ్గు చేటన్నారు. పుంగనూరులో జరిగిందంతా ప్రజాస్వామ్యంపై వైసీపీ చేసిన దాడిగా లోకేశ్ అభివర్ణించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలి

- ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు

పూతలపట్టు, ఆగస్టు 4, మనం న్యూస్: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలని ఎమ్మెల్యే ఎంఎస్ బాబు అన్నారు. గడప గడప కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పూతలపట్టు మండలం పోలవరం సచివాలయ గ్రామాల్లో ఆయన పర్యటించారు. కొత్త కార్డులను. ఓటిఎస్ పట్టాలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందించాడు. రెవిన్యూ రికార్డులో తప్పులు తడకలు ఉన్నాయని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమన్నారు. వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి అర్హులను గుర్తించి ప్రభుత్వం పథకాలను అందించాలన్నారు. పెండింగ్ లో ఉన్న హౌసింగ్ కాలనీలను వెంటనే పూర్తి చేయించాలని సిబ్బందిని కోరాడు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు ద్వారక నాథరెడ్డి, మురళీకృష్ణ, సర్పంచులు నిర్మల, ఎమ్మెస్ మనీ, ప్రవీణ్ కుమార్, ఎంపిటిసిలు కృష్ణమ్మ, రాణమ్మ, యతీష్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు జయచంద్ర రెడ్డి, జడ్పిటిసి దేవిక, కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, సచివాలయాల కన్వీనర్ సుధాకర్ రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు తలుపులపల్లి బాబు రెడ్డి, రాజారత్నం రెడ్డి, మాజీ ఎంపీటీసీ ప్రభాకర్ రెడ్డి, పారిశ్రామికవేత్త జగదీశ్వర్ రెడ్డి, ఎంపీడీవో గౌరీ, తాసిల్దార్ విజయభాస్కర్, వ్యవసాయ సలహా మండల అధ్యక్షుడు కోదండ రెడ్డి, మీడియా కోఆర్డినేటర్ ఉమాపతి, నాయకులు నిరంజన్ రెడ్డి, ఉదయ భాస్కర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, సుధాకర్ రెడ్డి, షణ్ముఖం, భరత్ , నవీన్ రెడ్డి, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాహుల్‌కు ఊరటపై కాంగ్రెస్ హర్షం

- బిజెపి కుట్రలు ఫలించలేదన్న గిడుగు

విజయవాడ, ఆగస్టు 4 (మనం న్యూస్): కాంగ్రెస్ అగ్రనేత రా హుల్ గాంధీపై బీజేపీ నేతలు వేసిన కేసులలో సుప్రీం కోర్ట్ స్టే ఇవ్వ డం పట్ల ఏపీ పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు హర్షం వ్యక్తం చేశారు. రాహుల్‌కు సుప్రీంలో న్యాయం దక్కిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. న్యాయం గెలిచిందని. బీజేపీ ప్రభుత్వ కుట్రలు చిత్తయ్యాయన్నారు. రానున్న రోజుల్లో ఇండియా కూటమి అధికారంలోకి రా కుండా ఎవ్వరూ ఆపలేరని ఏపీపీసీసీ చీఫ్ గిడుగు రుద్రరాజు స్పష్టం చేశారు. కాగా. 'మోదీ ఇంటిపేరు' పరువు నష్టం కేసులో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి సుప్రీం కోర్టులో భారీ ఊరట లభించింది. రాహుల్ దోషి అంటూ గుజరాత్ కోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీం నిలిపేయడంతో ఆయన పార్లమెంటులో తన గళాన్ని వినిపించే అవకాశం మళ్లీ రా బోతోంది. దీనికి సంబంధించిన లోక్‌సభ సచివాలయం నుంచి ప్రకటన రావాల్సి ఉంది.

వైసిపి 90శాతం హామీలు నెరవేర్చలేదు

విశాఖపట్టణం, ఆగస్టు 4 (మనం న్యూస్): ఎన్నికల సందర్భంగా వైసీపీ ఇచ్చిన మేనిఫెస్టోలో 90 శాతం హామీలు ఇంకా నెరవేర్చలేదని విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఆరోపించారు. హామీలన్నీ అమలు చేశామని డబ్బా కొట్టుకుంటున్నారని మండిపడ్డారు. మహా శక్తి చైతన్య రథ యాత్ర ప్రారంభం సందర్భంగా మాట్లాడిన ఆయన వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. నవరత్నాలలో హైలెట్ చేసిన ఒక్కటంటే ఒక్క హామీ కూడా పూర్తి స్థాయిలో అమలు కాలేదన్నారు. మహిళలు, రాష్ట్ర అభివృద్ధి సాధించాలం టే మళ్లీ చంద్రబాబు సీఎం కావాలన్నారు గంటా శ్రీనివాస్ రావు. నేడు ప్రారంభమైన మహాశక్తి చైతన్య రథ యాత్ర నలభై రోజుల పాటు వివిధ ప్రాంతాల్లో తిరుగుతుందని అన్నారు. ఈ యాత్రతో మహిళల్లో చైతన్యం వస్తుందని తెలిపారు. ఆ దిశగానే ఈ యాత్ర సాగుతుందని వివరించారు. దివంగత ఎన్టీఆర్ మహిళలకు పెద్ద పీట వేశారని గుర్తు చేశారు. దాన్ని చంద్రబాబు కంటిన్యూ చేశారని వివరించారు. ఆస్తిలో సమాన హక్కులు, మహిళలు రిజర్వేషన్‌లు, మహిళ యూనివర్సిటీ ఏర్పాటు ఆ మహనీయుడి ఘతన అని తెలియజేశారు. చంద్రబాబు నాయుడు టైంలో మహిళలకు ఆర్థిక సాధికారత దిశగా దీపం పథకం, డ్వాక్రా సంఘాల ద్వారా రుణాలు ఇచ్చారని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ముందు భారీగా హామీలు ఇచ్చి తూట్లు పొడిచారన్నారు. అమ్మఒడి అందరికీ ఇస్తామని చెప్పి కుటుంబంలో ఒక్కరికే పరిమితం చేశారని తెలిపారు. మోసపూరిత ప్రకటనలతో ప్రజలను మభ్యపెట్టార న్నారు. మళ్లీ సిగ్గు లేకుండా హామీలు 98.85 అమలు చేశామని ప్రచారం చేసుకోవడం కామెడీగా ఉందన్నారు. నవరత్నాలలో హైలెట్ చేసి చెప్పి ఒక్క రత్నమైనా పూర్తిగా అమలు చేశారా? అని గంటా శ్రీనివాసరావు ప్రశ్నించారు. మద్యపాన నిషేదం హామీకి తూట్లు పొడిచారన్నారు. దానిపై అప్పులు తేవడం తప్ప దాని అమలుపై చిత్తశుద్ధి ఎక్కడ ఉందన్నారు. జగన్ ఇచ్చిన హామీల్లోని 16 అంశాలపై మడమ తిప్పారని ఆరోపించారు. సీపీయస్ రద్దు అమలు చేయలేని. ఉద్యోగులను కూడా మోసం చేశారని విమర్శించారు. రాజధాని నిర్మాణాన్ని అయోమయంలో పడేశారన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం టీడీపీ హయాంలో 75శాతం పూర్తి అయితే వైసీపీ వచ్చాక కనీసం నాలుగు శాతం కూడా చేయలేదన్నారు గంటా. ప్రత్యేక హోదా గాలికి వదిలేశారన్నారు. మూడు వేల కోట్ల రూపాయలతో ధరల స్తిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామన్నారు ఏమందని నిలదీశారు. జాబ్ క్యాలెండర్, ప్రకృతి వైపరీత్యాలకి 4వెల కోట్లు ఇస్తామన్న హామీ ఎక్కడకు వెళ్లిందన్నారు. ఏటా డిఎస్సీ మాటలేదన్నారు. కోల్డ్ స్టోరేజ్, పంటలకు గిట్టుబాటు ధర, జర్నలిస్టులకు ఇల్లు, వృద్ధాశ్రమం, ఇస్లామిక్ బ్యాంకులు, కొత్త పరిశ్రమలు ఇవన్నీ అమలు చేశారా అని నిలదీశారు. నూటికి తొంబై తొమ్మిది శాతం పెండింగ్‌లో ఉన్నాయన్నారు గంటా శ్రీనివాస్‌రావు. మొదటి నాలుగు సంవత్సరాలు ఏమి చేయలేదని... ఇప్పుడు శంకుస్థాపనలతో హడావుడి చేస్తున్నారని ఆరోపించారు. ఇలా చేయడం వల్ల లాభం ఏంటి అని ప్రశ్నించారు. సచివాలయాలు కూడా వైసీపీ వాళ్లు కట్టినవి కాదని... టీడీపీ హయాలంలో కట్టినవేనని అన్నారు. ఆర్ 5 జోన్‌లో పేదవారికి ఇళ్లు అంటూ జగన్ హడావుడి చేశారన్నారు గంటా. నిర్మాణాలు ఆపేయాలని ఇప్పుడు కోర్టు తీర్పు ఇచ్చిందని ఆ ఖర్చంతా ఎవరు భరిస్తారని ప్రశ్నించారు. లోకేష్ పాదయాత్రలో ప్రజలు భాగస్వాములు అవుతున్నారన్నారని. మహాశక్తి కార్యక్రమంతో మహిళలు మరింత ముందుకు వస్తారని అభిప్రాయపడ్డారు. చంద్రబాబు నాయుడు పర్యటన పదో తేదీ వరకు సాగుతుందని తెలిపారు గంటా. సాగు నీటి ప్రాజెక్టుల సందర్శన 8న విశాఖ రానున్నారని ప్రకటించారు. కర్నూలు, కడప అనంతపురంలో ప్రోగ్రాం ప్రారంభమైందని అన్నారు. పులివెందుల ప్రజలు కూడా చంద్రబాబు నాయుడుని ఆశీర్వదించారని అభిప్రాయపడ్డారు. జగన్ మోహన్ రెడ్డి సొంత ఇలాకాలో కూడా వైసీపీపై వ్యతిరేకత వ్యక్తమవుతుందన్నారు.

రామకుప్పంలో యువ సైకిల్ యాత్ర ప్రారంభం

- నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో యువ సైకిల్ యాత్ర
- సైకిల్ యాత్ర ప్రారంభం సందర్భంగా సైకిల్ తొక్కుతూ ర్యాలీ నిర్వహించిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

కుప్పం, ఆగస్టు 4, మనం న్యూస్: కుప్పం నియోజకవర్గ సంబంధించి రామకుప్పం లోతెలుగు యువత ఆధ్వర్యంలో సైకిల్ యాత్ర ప్రారంభం అయింది సైకిల్ యాత్ర ప్రారంభం సందర్భంగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మరియు మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు సైకిల్ తొక్కుతూ ర్యాలీ నిర్వహించారుఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడు తూ: నా ఓటు ముఖ్యమంత్రి అభ్యర్థికే. మరి మీ ఓటు ముఖ్యమంత్రి కే ఓటు వేయాలని ఓడిపోయే వైసీపీకి ఓటు వేయద్దనిరాష్ట్రంలో వైసిపి అ ధికారంలో వచ్చాక ఒక కంపెనీ లేదు ఆదాయం లేదని బటన్ నొక్కి డబ్బులు

వేస్తున్నారు ఆ డబ్బు ఎక్కడి నుంచి వస్తుందిమన జేబులో నుంచి కాదా అనిమన జోబిలో నుంచి వంద రూపాయలు కొట్టి పది రూపాయలు బిక్షం వేస్తున్నారంటూరాష్ట్ర యువత రాష్ట్రంలో పని చేసే పరిస్థితి ఉందా..? రాష్ట్ర యువత పక్క రాష్ట్రాలకు వలసలు వెళ్తున్నారని కుప్పంకు ఇండస్ట్రియల్ హబ్, ఎయిర్పోర్ట్ తీసుకొస్తామనికుప్పం నియో జకవర్గంలో లక్ష ఓట్ల మెజారిటీతో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షు డు నారా చంద్రబాబునాయుడు గెలిపించి నియోజకవర్గాన్ని దేశంలోనే అత్యంత ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాంభరత్ ను గెలిపిస్తే మంత్రిని చేయడం కాదు ఇప్పుడే మంత్రిని చేయండివన్నెకుల, బీసీలపై చిత్తశుద్ధి ఉంటే భరత్‌ను ఇప్పుడే మంత్రిని చేయండి. భరత్ మంత్రిని చేసి కుప్పం అభివృద్ధి చేస్తే స్వాగతిస్తామనిటిడిపి కుప్పంలో ఓడిపోతే టి డిపి కార్యకర్తలు నేతలు కుప్పం వీడి పోతాంవైసిపి అభ్యర్థి ఓడిపోతే కు ప్పం నుంచి వైసీపీ నేతలు, కార్యకర్తలు కుప్పాన్ని వీడుతారా అని సవా ళ్ళు విసిరారుకుప్పం అభివృద్ధి అంటే చంద్రబాబే2024 ఎన్నికల్లో తెలు గుదేశం పార్టీ అధికారంలో వచ్చాక మిషన్ రాయలసీమ ద్వారా రాయ లసీమ రూపు రేఖలు మారుస్తామని అన్నారుఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ తెలుగు దేశం పార్టీమహిళలు, కార్యకర్తలు, నాయకులు భా రీగా తరలివచ్చారు.

శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో భక్తులకు అన్నదానం

- ఉభయ దాతలు గురుమూర్తి రెడ్డి

చంద్రగిరి, ఆగస్టు 4, మనం న్యూస్ : చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయానికి వచ్చే భక్తులకు పెరుమాళ్లపల్లి చెందిన గురుమూర్తి రెడ్డి అన్నదానానికి ఉభయ దాతలుగా వ్యవహరించారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని అన్నారు. అమ్మవారి అన్నదానంలో పాలుపంచుకోవడం ఆనందదాయకంగా ఉందని వెల్లడించారు. పాలకమండలి చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ ఈవో పుట్టా రామకృష్ణారెడ్డి అన్నదాన ఉభయ దాతలు గురుమూర్తి రెడ్డి కుటుంబ సభ్యులకు అమ్మవారి దర్శనం ఏర్పాట్లు గావించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఉదయం అమ్మవారికి సుగంధ ద్రవ్యాలు, పంచామృతాలతో అభిషేకం గావించి, అనంతరం భక్తులకు దర్శనం అనుమతించారు. రాహువు కాలం సమయంలో అమ్మవారి అభిషేక నీళ్లు భకులు పైన చల్లారు. మధ్యాహ్నం శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి మెంబర్లు కోలా మల్లికార్జున (మల్లీ), వేమారెడ్డి, శిరీష్ కుమార్, భక్తులు పాల్గొన్నారు.

మంత్రి పెద్దిరెడ్డికి చక్రవర్తి కృతజ్ఞతలు

తిరుపతి, ఆగస్టు 4 , మనం న్యూస్ : మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని స్టేట్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యులు ఎం.సునీల్ చక్రవర్తి కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. శుక్రవారం పంచాయి తీరాజ్, గ్రామీణాభివృద్ధి, గనుల, భూగర్భ శాఖ రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తన నివాసంలో రా ష్ట్ర రవాణా శాఖ సభ్యులు ఎం.సునీల్ చక్రవర్తి మర్యాదపూర్వకంగా కలిసి దుశ్యాలువాళ్ళు కప్పి పుష్పగుచ్చానందించికృతజ్ఞతలు తెలి పారు. ఈ సందర్భంగా సునీల్ చక్రవర్తి మాట్లాడుతూ తనపై న మ్మకంతో నాకు ఈ పదవిని కట్టబెట్టినందుకు తమ వంతు బాధ్యతగా నిర్వహించి పదవి రావడానికి కారకులైన ప్రతి ఒక్కరికి ధన్య వాదాలు తెలియజేస్తూ వారికి మంచి పేరు తీసుకొస్తానని అలాగే పార్టీ బులోపేతం కోసం పని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వేషాలమ్మ గుడి మాజీ చైర్మన్ బొడ్డు అశోక్, జిల్లా ఎస్సీ సెల్ నా యకుడు సెల్వకుమార్ తదితరులు పాల్గొన్నారు..

తల్లిపాలు బిడ్డకు అమృతం

- తల్లిపాల వారోత్సవాలలో స్త్రీ సంక్షేమ శాఖ అధికారిణి సుహాసిని

చంద్రగిరి, ఆగస్టు 4, మనం న్యూస్ : మండల పరిధిలోని మండపంపల్లెలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాలు అమృతం లాంటిదని ఈ క్రమంలో శుక్రవారం చంద్రగిరి స్త్రీ సంక్షేమ శాఖ అధికారిని సుహాసిని అన్నారు. 0-6 నెలలు వరకు బిడ్డలకు తల్లిపాలు పట్టించాలని, పుట్టిన బిడ్డ వెంటనే తల్లిపాలు అందించాలి, పాలల్లో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ప్రతి శిశువుకు తల్లి రెండు సంవత్సరాలు తల్లిపాలు కచ్చితంగా అందించాలని గర్భవతులు, బాలింతలకు తెలియపరిచారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 10 రకాల పోషకాహారంటేక్ హోమ్ రేషన్ గర్భవతులు, బాలింతలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సుజాత, ముని లక్ష్మి మునీశ్వరి మునిలక్ష్మి, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

నేడు టీడీపీ అధినేత శ్రీకాళహస్తికి రాక

- సభ ఏర్పాట్లను పరిశీలించిన సుధీర్ రెడ్డి

శ్రీకాళహస్తి, ఆగస్టు 4, మనం న్యూస్: టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు శనివారం శ్రీకాళహస్తికి రానున్నారు. ఏపీ సిడ్స్ సర్కిల్ నుంచి బేరివారి మండపం వరకు ర్యాలీ నిర్వహించనున్నారు. అక్కడే నారా చంద్రబాబు నాయుడు యుద్ధబేరి సభ నిర్వహించనున్నారు. సభ ఏర్పాట్లను శుక్రవారం పరిశీలించిన శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి టీడీపీ నేతలతో కలసి పరిశీలించారు. పట్టణ వీదులు టీడీపీ ప్లెక్సీలతో పసుమయం అయ్యాయి. సభకు జన సమీకరణలో సుధీర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యేలు ఎస్సివి నాయుడు, సత్రవాడు మునిరామయ్యలు, ఇతర టీడీపీ నేతలు బిజీ బిజీగా ఉన్నారు.

ఓటరు జాబితా, పోలింగ్ స్టేషన్ల మార్పులు చేర్పులపై అభ్యంతరాలుంటే చెప్పాలి

● జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్

నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 04 (మనం న్యూస్) : ఎన్నికల ఓటరు జాబితా, పోలింగ్ స్టేషన్ల మార్పు, చేర్పులపై అభ్యంతరాలు ఉంటే ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ పొలిటికల్ పార్టీ ప్రతినిధులను కోరారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ కె. సీతారామ రావుతో కలిసి పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో 2వ స్పెషల్ సమ్మరీ రివిజన్‌పై శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ ఎన్నికలు సమీపంలో ఉన్నందున ఇదే చివరి సమ్మరీ రివిజన్ ఉంటుందని, అక్టోబర్ 1వ. తేదీ నాటికి 18ఏళ్లు పూర్తి చేసుకుంటున్న యువత ఇప్పుడే ఓటరు జాబితాలో పేరు నమోదుకు దరఖాస్తు చేసుకునేలా చూడాలని పార్టీల ప్రతినిధులకు సూచించారు. డబుల్ ఓటర్లు ఉన్నట్లు లేదా మరణించిన వారి పేర్లు తొలగించాల్సిన ఉందని గమనిస్తే ఫారం-7 ద్వారా దరఖాస్తులు బిఎల్ఓలకు ఇవ్వాల్సిందిగా తెలిపారు. ఆగస్టు 21న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించడం, ఇందులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే వాటని సెప్టెంబర్ 19లోగా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గం-81లో 259 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, అచ్చంపేట నియోజకవర్గం-82లో 265 పోలింగ్ కేంద్రాలు, కొల్లాపూర్ నియోజకవర్గం-85లో 268 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. కొల్లాపూర్‌లో కొత్తగా మరో పోలింగ్ స్టేషన్‌కు ప్రతిపాదనలు వచ్చాయని, ఇంకా ఏమైనా మార్పులు, చేర్పులు లేదా కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు అవసరమని భావిస్తే నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఏర్పాటు చేసే సమావేశంలో ప్రతిపాదనలు పెట్టాలని సూచించారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో గరిష్టంగా 1300 ఓటర్లు కలిగి ఉంటారని, 6 నెలల నుండి కొత్త కోటర్లు ఎక్కడైనా పెరిగినట్లు గుర్తిస్తే ప్రతిపాదనలు పెట్టాలన్నారు. ప్రస్తుతం 1300 దాటినవి జిల్లాలో 6 పోలింగ్ కేంద్రాలు గుర్తించడం జరిగిందన్నారు. ఇందులో నాగర్ కర్నూల్-3, అచ్చంపేటలో-2, కొల్లాపూర్‌లో-1 గుర్తించినట్లు తెలిపారు. 1300లకు మించి కొత్తగా మరో 50-60 ఓటర్లు నమోదు అయితే అదనంగా పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు ఎన్నికల కమిషన్‌కు ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందన్నారు. తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించేందుకు పొలిటికల్ పార్టీలు తమ పోలింగ్ బూత్ ఏజెంట్లను నియమించి వారి పేర్లు ఇవ్వాలని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సీతారామ రావు, ఆర్డీఓలు కె వెంకట్ రెడ్డి, గోపి రామ్, నాగయ్య, పొలిటికల్ పార్టీల ప్రతినిధులు సిపిఐ ఎం. శవ శంకర్, వైఎస్ఆర్‌టిపి మొహ్మద్ హుస్సేన్, లక్ష్మయ్య, టిడిపి బాలకృష్ణ, కాంగ్రెస్ అర్ధం రవి, బిఆర్‌ఎస్ వెంకటయ్య, బిజెపి చందు, బా.స.పసి కళ్యాణ్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచుకోవాలి

నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 04 (మనం న్యూస్) : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచుకోవాలని అకాడమిక్ మోనిటరింగ్ ఆఫీసర్ ఎం.డి షర్ఫుద్దీన్, స్టాటిస్టికల్ కో-ఆర్డినేటర్ మురళీధర్ రెడ్డిలు ఉపాధ్యాయులకు సూచించారు. తాడూరు మండల పరిధిలోని జెడ్పీహెచ్ఎస్ మేడిపూర్‌లో ఎఫ్ఎల్ఎన్ మండల శిక్షణా కేంద్రాన్ని వారు శుక్రవారం సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రెండు రోజుల పాటు గణితంపై నిర్వహించే శిక్షణను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి పాఠశాలకు తరగతి వారీగా తెలుగు, ఇంగ్లీష్, గణితం విషయాలకు సంబంధించిన లెసన్ ప్లాన్లను ఆధారంగా చేసుకొని తరగతి గదిలో బోధిస్తూ విద్యార్థులకు ఇచ్చిన వర్క్ బుక్కుల్లో మూలాకనం చేయాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పాటశాలకు ఇచ్చిన ట్యాబ్‌ల సహాయంతో విద్యార్థులకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఐఎస్ఎంఎస్, యూ డేస్ పల్స్ వెబ్‌సైట్లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ నోడల్ అధికారి తిరుపతయ్య, అసిస్టెంట్ కోర్స్ డైరెక్టర్ శ్రీనివాస రెడ్డి జిహెచ్ఎం, రిసోర్స్ పర్సన్స్ అమరేందర్ రెడ్డి, శ్రీనివాస్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాలకు దరఖాస్తుల స్వీకరణ

● జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి షేక్ ఫయాజుద్దీన్

నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 04 (మనం న్యూస్) : జిల్లాలోని 67 మద్యం షాపులకు 2023-25 సంవత్సరానికి సం బంధించిన లైసెన్స్ కోసం నోటిఫికేషన్ వి డుదల అయ్యిందని, దరఖాస్తు చేసుకున్న వాటికి ఈ నెల 21న లాటరీ ద్వారా ఎం పిక చేయనున్నట్లు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి షేక్ ఫయాజుద్దీన్ శుక్రవారం తెలిపా రు. నేటి నుండి ఈ నెల 18 వరకు ఉద యం 11 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆయా పని దినాల రోజు ల్లో దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. 18 చివరి తేదీన సా యంత్రం 6గంటల వరకు దరఖాస్తులను స్వీకరణ ఉంటుందన్నారు. దరఖాస్తులను జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని మొదటి అంతస్తులో గల జిల్లా మద్య నిషేదం, ఎక్సైజ్ కార్యాలయం రూం నెం. ఎఫ్ 16, ఎఫ్-17లో అందజేయాలని సూచించారు. ఈ నెల 20న దరఖాస్తులను పరిశీలించి 21న సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన లాటరీ ద్వారా ఎంపిక చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఒక్కో దుకాణానికి దరఖాస్తు ఫీజు రూ. 2ల క్షలు ఉంటుందన్నారు. ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా, ఎన్ని షాపులైనా తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఎస్టీలకు-4, ఎస్సీలకు-9, గౌడ కు లస్తులకు-9 దకాణాలను రిజర్వేషన్ కల్పించడం జరిగిందని, మిగతా 45 షాపులకు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు దారులు రూ. 2లక్షల డిడిని డిపిఇఓ నాగర్ కర్నూల్ పేరు మీద తీయాలన్నారు. ఈ నెల 21న ఉదయం 11 గంటలకు కలెక్టర్ ఆధ్వర్యంలో మద్యం దుకాణాల కేటాయింపులపై డ్రా ఉంటుందన్నారు. షాప్ నెం-38పై ఒక దరఖాస్తు స్వీకరించినట్లు ఆయన తెలిపారు.

టిఎంఆర్ యువ సేన ఆధ్వర్యంలో

● దహన సంస్కారాల కోసం ఆర్థిక సాయం

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 04 (మనం న్యూస్) : టిఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో దహన సంస్కారాల కోసం బాధిత కుటుంబ సభ్యులకు శుక్రవారం ఆర్థిక సాయం అందజేశారు. పట్టణంలోని 7వ. వార్డుకు చెందిన నందిమల్ల అలివేల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న టిఎంఆర్ యువసేన నాయకులు ఎంపిపి మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మేఘారెడ్డి మృతుని కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా పరామర్శించారు. తక్షణ ఆర్థిక సాయంగా రూ. 5వేలు పంపించడంతో బాధిత కుటుంబ సభ్యులకు అందజేసినట్లు టిఎంఆర్ నాయకులు డి శ్రీనివాస్ యాదవ్, నందిపేట తిరుపతయ్య, ఎన్ రఘు, విష్ణువర్ధన్, గొల్ల మనెమ్మ, గొల్ల అలివేల తెలిపారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి సానుభూతిని తెలిపారు. అలాగే పెద్దమందడి మండలం అల్వాల గ్రామంలో కొత్త కోట గజ్జల రామయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని దహన సంస్కారాల కోసం రూ. 5వేలను తూడి మేఘారెడ్డి తరపున ఉప సర్పంచు సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మృతిని కుటుంబానికి అందజేశారు. వీరితోపాటు లక్ష్మీకాంతరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, కె. వెంకట్రెడ్డి, రాజవర్ధన్, అరవింద్, మైబు తదితరులు ఉన్నారు.

మేఘారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 04 (మనం న్యూస్) : వనపర్తి నియోజకవర్గ ప్రజా నాయకుడు తూడి మేఘారెడ్డి సమక్షంలో వేలాది మంది కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరి హైదరాబాద్ నుండి వచ్చిన తూడి మేఘారెడ్డి బృందం ఆధ్వర్యంలో ఖిల్లా ఘణపురం మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మేఘా రెడ్డి నాయకత్వంలో ముందుకు సాగుతామని వారు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేఘారెడ్డి పార్టీలో చేరిన వారందరికీ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మధు, శ్రీశైలం, రాములు, మన్నెం, రామచంద్రయ్య, రజిని, దామోదర్, భాస్కర్ రెడ్డి, ఆనంద్, తూడి భాస్కర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, మేఘారెడ్డి, రామకృష్ణా, భగవంతు, ఆంజనేయులుతో పాటు పలువురు కాంగ్రెస్‌లో చేరారు.

విమానాశ్రయంలో మేఘారెడ్డికి ఘన స్వాగతం

ప్రజా సమస్యలపై నిత్యం ఆలోచిస్తూ నిరుపేద ప్రజల ఆశాజ్యోతి, వనపర్తి నియోజకవర్గంలో అనతి కాలంలోనే పేరు ప్రఖ్యాతలు గడించిన మేఘారెడ్డికి పార్టీ యువకులు ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ అధిష్టానం జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో కాంగ్రెస్ పారీలో చేరి ఢిల్లీ నుండి వనపర్తికి వస్తున్న సందర్భంగా విమానాశ్రయంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు. అన్న వెంటనే నేనున్నానంటూ... పలికే అన్న వెంటనే ఉంటూ తన అడుగుజాడల్లో నడిచేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పేందుకు సంతోషంగా ఉందన్నారు.

బిఆర్ఎస్ బిజెపికి ఓటేస్తే గోతిలో పడ్డట్టే

● మాజీ మంత్రి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 04 (మనం న్యూస్) : బిఆర్ఎస్, బిజెపికి ఓటు వేస్తే మనగోతి మనమే తవ్వుకున్నట్లు ఉంటుందని మాజీ మంత్రి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో హాత్ సేహాత్ జోడు పాదయాత్ర అంబేద్కర్ చౌక్ నుండి భగత్ సింగ్ నగర్ 22 వ వార్డు వరకు శుక్రవారం నిర్వహించారు. బాలరాజు నాయుడు, గాంధీల ఆధ్వర్యంలో 20 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు చిన్నారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడారు. దళిత, గిరిజనులకు మూడెకరాల భూమి ఇస్తానని, దళితున్ని సిఎం చేస్తానని, పేదలకు డబుల్ బెడ్ రూం హామీ ఊసే ఎత్తడం లేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నేటికీ అమరవీరుల కుటుంబాలను సాయం అందించడంలో విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే మీ అమూల్యమైన ఓటుతో గెలిపించి బిఆర్ఎస్, బిజెపి పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని పాదయాత్రలో ప్రజలకు వివరించారు. 22, 6, 7వ వార్డుల్లో మాజీ మంత్రి చిన్నారెడ్డి పాదయాత్ర సందర్భంగా నందిమల్ల యాదయ్య కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేశవారు. బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో బాలరాజు నాయుడు గాంధీ, చింతకాలయ కృష్ణ ముదిరాజ్, మహేష్ ముదిరాజ్, వాజీద్ అలీఖాన్ సమ్మి ముజాత్ బహీద్, బాలపీరు, వడ్డేబాల పీరు, వడ్డేమణ్యం, వడ్డే నరసింహ, కొల్లాపూర్ కృష్ణ, మూవీస్ అలివేలమ్మ, వడ్డే చిన్నమ్మ, కాంతమ్మ, వెంకటమ్మ, దశరథంలు చేరారు. మోడీ ఇంటి పేరు వ్యాఖ్యల నేపథ్యంలో సూరత్ కోర్టు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి మధ్యంతర ఉత్తర్వులు జారీచేసి ఊరట లభించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. చిన్నారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు బాణ సంచాల కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చీర్లచందర్, మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షులు నందిమల్ల యాదయ్య, ఎస్ఎస్ఎల్ జిల్లా అధ్యక్షులు కొంకి వెంకటేష్, మున్సిపల్ కౌన్సిలర్ సుమిత్ర యాదగిరి, మాజీ కౌన్సిలర్ కృష్ణబాబు, మైనార్టీ జిల్లా అధ్యక్షులు సమ్మద్‌మియా, వనపర్తి మండల అధ్యక్షులు వెంకట్ నారాయణ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దివాకర్ యాదవ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాబా, మీడియా కో-ఆర్డినేటర్ డి. వెంకటేష్, ఓబిసి పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జానకి రాములు, మాజీ సర్పంచు సురేష్, పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధనా కార్యదర్శి నరసింహ, గోపాల్‌పేట ప్రధాన కార్యదర్శి జిల్లెల ప్రవీణ్ కుమార్ రెడ్డి, భాస్కర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెంటపల్లి రాములు, నాగరాజు, వెంకటేశ్వర రెడ్డి, విజయ్, రవి గంధం లక్ష్మయ్య, మియా అల్తా నసీర్, నాగార్జున, కురటి నరేష్, జి. తిరుపతయ్య, ముఖిద్ బిక్కు మియా, డి. గోపి సాగర్ రాంబాబు, జె లీలావతి, ఇంద్ర, నాగన్న, శివ, కే. శివ, శ్రీనివాసులు, జి రాములు, బషీర్, మోహరాజ్, శ్రీరంగాపురం మండల అధ్యక్షులు రాములు యాదవ్, గోవర్ధన్, ధర్మారెడ్డి, యాపర్ల రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అవస్థల్లో అప్పాయిపల్లి డబుల్ బెడ్‌రూం వాసులు

● బిజెపి రాష్ట్ర నాయకులు కృష్ణ, సబిరెడ్డి వెంకట్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 04 (మనం న్యూస్) : వనపర్తి రూరల్ మండలం అప్పాయపల్లి శివారులోని డబుల్ బెడ్ రూం వాసులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని బిజెపి రాష్ట్ర నాయకులు కృష్ణ, సబిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. అప్పాయిపల్లి శివారులోని డబుల్ బెడ్ రూం ఇళ్లను వారు శుక్రవారం పరిశీలించారు. వనపర్తి పట్టణంలో రోడ్ల విస్తరణలో ఇళ్లు కోల్పోయిన వారికి అప్పాయిపల్లి శివారులో డబుల్ బెడ్‌రూం ఇళ్లను ప్రభుత్వం కేటాయించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అప్పాయిపల్లి శివారులో ప్రభుత్వం 160 డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మించి లబ్ధిదారులకు అందజేస్తే అందులో 30 కుటుంబాలు మాత్రమే నివాసం ఉంటున్నాయని తెలిపారు. శివారులోని డబుల్ బెడ్ రూం ఇళ్లు వాగుకు పక్కనే ఉండడంతో వర్షాలకు మొదటి ఫ్లోర్‌లోకి నీళ్లు రావడంతో బాధితులు ఇబ్బందులకు గురౌతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డబుల్ బెడ్ రూం ఇళ్లకు ప్రహరీ సౌకర్యం లేనందున అడవిలోని విషపురుగులు ఇళ్లలోకి వస్తున్నాయని అన్నారు. అలాగే తాగునీటి పైపులైన్లు, డ్రెయినేజీ లైన్లు ఒకే వరుసలో వేయడం వల్ల తాగునీరు కలుషితమై ప్రజలు అనారోగ్యానికి గురౌతున్నారని తెలిపారు. రోడ్ల విస్తరణలో తమ విలువైన కోట్ల రూపాయల ఆస్తి కోల్పోయి డబుల్ బెడ్ రూం పేరుతో అడవిలో వచ్చి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రహదారుల విస్తరణ కోసం ప్రభుత్వ నిధులు మంజూరు చేసుకొని నష్టపరిహారం చెల్లించకుండా బాధితులను అడవిలో కట్టిన ఇళ్లకు పంపడం దారుణమన్నారు. వెంటనే మంత్రి, జిల్లా కలెక్టర్ అప్పాయిపల్లి శివారులోని డబుల్ బెడ్ రూం ఇళ్లను పరిశీలించి బాధితులకు వసతులు మెరుగు పర్చాలని కోరారు. కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి శ్రీశైలం, జిల్లా ప్రధాన కార్యదర్శి డి నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు ఎ. సీతారాములు, జిల్లా అధికార ప్రతినిధి బచ్చు రాము, జిల్లా కార్యదర్శి బి పరుశరాం, పట్టణ ప్రధాన కార్యదర్శి సూగూరు రాములు, నాయకులు బలేమోని రాములు, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ స్వాగత ర్యాలీని జయప్రదం చేయండి

● తూడి మేఘారెడ్డి యువసేన

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 04 (మనం న్యూస్) : నియోజవర్గ నేత తూడి మేఘారెడ్డి ఢిల్లీలో ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం మొదటి సారిగా నియోజకవర్గానికి వస్తున్నందున నిర్వహించున్న స్వాగత ర్యాలీని విజయవంతం చేయాలని తూడి మేఘారెడ్డి యువసేన నాయకులు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. సలికెలాపురం గ్రామం ఖిల్లా ఘనపూర్ మండలం నుండి గోపాల్‌పేట, వనపర్తి, పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండల మీదుగా వనపర్తి మండలం సవాయి గూండెం గ్రామంలో ర్యాలీ ముగుస్తుందని తెలిపారు. స్వాగతి ర్యాలీలో కార్లు, బైక్‌లతో ఉదయం 8గంటలకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని టిఎంఆర్ యువసేన నాయకులు తెలిపారు.

21న లాటరీ ద్వారా మద్యం దుకాణాల ఎంపిక

● జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి ప్రభు కుమార్

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 04 (మనం న్యూస్) : జిల్లాలోని మద్యందుకాణాలకు టెండర్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం అయ్యిందని, జిల్లాలోని మొత్తం 37 ఎ -4 షాపులకు 2023- 25 కు సంబంధించిన లైసెన్స్ కోసం ఈ నెల 21న లాటరీ ద్వారా దుకాణాల ఎంపిన నిర్వహించనున్నట్లు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి ప్రభు కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగష్టు 4 నుండి 18వ. తేదీ వరకు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తుల స్వీకరణ ఉం టుందన్నారు. స్వీకరించిన దరఖాస్తులను జిల్లా ఐడిఓసిలని మొదటి అంతస్తు రూమ్ నెం. 111లో అందజేయాలన్నారు. ఆగష్టు 20 న దరఖాస్తుల పరిశీలన చేసి 21న సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని గ్రౌండ్ ఫ్లోర్, రూమ్ నెం. 3 సమావేశ హాల్‌లో లక్కీ డీప్ ద్వారా షాపులు కేటాయించడం జరుగుతుందన్నారు. ఒక్కో దుకాణానికి దరఖాస్తు ఫీజు రూ. 2 లక్షలు ఉంటుందన్నారు. రూ.2 లక్షల డిడిని డిపిఇఓ వనపర్తి పేరు మీద తీయాలన్నారు. ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా, ఎన్ని షాపులైన తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలోని 37 మద్యం దుకాణాలకు ప్రభుత్వం నూతన మద్యం పాలసీలో భాగంగా దుకాణాల కేటాయింపుపై రిజర్వేషన్లను అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

మాసిపూసి మారేడు కాయ చేయడం కేసీఆర్‌కు అలవాటే

● వంచ వెంకట్ రెడ్డి

బచ్చన్నపేట, ఆగస్టు 04, మనం న్యూస్ : మాటల గారడితో ప్రజలను పక్కదోవ పట్టించి మాసిపూసి మారేడుగాయ చేయడం కేసీఆర్‌కు అలవాటేకదా అని బచ్చన్నపేట కాంగ్రెస్ మండల పార్టి అధ్యక్షులు వంచ వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం మాజీ టీపీసీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టి అధ్యక్షుడు వంచ వెంకటరెడ్డి కిసాన్ స్టేట్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పిన్నింటి నారాయణరెడ్డిలతో కలిసి తమ్మడపల్లె గ్రామంలో మాట్లాడుతూ రైతు రుణమాఫీ విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ మసి పూసి మారేడు కాయ చేయడం ఆయనకు అలవాటయిందని అన్నారు. ఎలక్షన్స్ దష్టిలో పెట్టుకొని మొదటగా ఆర్టీసీ విషయంలో విలీనం చేయనని మీడియా ముందు కుండబద్దలు కొట్టిన కేసీఆర్ ఇవాళ కేవలం ఎలక్షన్లను దష్టిలో పెట్టుకొని దాన్ని విలీనం చేస్తానని చెప్పడం జరిగిందన్నారు. ఇప్పుడు రైతు రుణమాఫీ విషయంలో ఏది క్లారిటీ ఇవ్వకుండా రుణమాఫీ అనిచెప్పడం ప్రజలను అవహేళన చేయడమే, ఎందుకంటే 2018 వరకే లక్ష రుణాలు లక్ష రూపాయలు రుణమాఫీఅని అన్నారు, దాని వడ్డీ అసలంతా య్యిందన్నారు, ఇది ఎట్లా మాఫీ చేస్తారో స్పష్టత ఇవ్వకుండా కేవలం రుణమాఫీ అని చెప్పేసి ప్రజలను వంచించడమే అన్నారు. 2014 లో, 18 లో మీరు బ్యాంకు రుణాలు కట్టొద్దు నేనే మాఫీ చేస్తా అని చెప్పడం వల్ల ఎంతోమంది వాటిని ముట్టుకోలేదని బాధ్యత కేసీఆర్ తీసుకోవాలన్నారు. బీసీ రుణాల పేరుతో బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన వాళ్లకు, బీసీలలో ఆర్థికంగా ఉన్నవాళ్ళకె ఇవ్వడం సరి కాదన్నారు. ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టడానికి ప్రజలు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు అని అని అన్నారు. ఈ కార్యక్రమంలో తమ్మడపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు స్థానిక రాజు కోడూరి మహాత్మాచారి జిల్లా ఓబీసీ సెల్ వైస్ చైర్మన్ చెరుకూరు శ్రీనివాస్ జిల్లా ఓబీసీ సెక్రెటరీ నర్మెట్ట ఆంజనేయులు గౌడ్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మ కరుణాకర్ రెడ్డి మండల ప్రచార కార్యదర్శి జంగిలి స్వామి మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు రాజేష్ ఖన్నా మండల కార్యదర్శి దాచారం కిష్టయ్య బచ్చన్నపేట టౌన్ వైస్ ప్రెసిడెంట్ ఆలువల రమేష్ సినియర్ నాయకులు మూల రాజిరెడ్డి దేవి ఎల్లారెడ్డి ఎనుగుల రాంరెడ్డి నక్కవాని గూడెం, గ్రామ శాఖ అధ్యక్షుడు బోధ బట్ల ఐలెయ్య మల్లా సిద్ధులు ఇమ్మడి భూపాల్ రెడ్డి,అశోక్ గౌడ్ పాల్గొన్నారు.

గోల్డ్ మెడల్‌తో చరిత్ర సృష్టించిన

భారత మహిళా ఆర్చర్లు

భారత మహిళా ఆర్చర్లు వరల్ ఆర్చరీ చాంపియన్‌షిప్‌లో చరిత్ర సృష్టించారు. బెర్లిన్‌లో జరుగుతున్న ఈ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించారు. ఈ పోటీల్లో ఏ కేటగిరీలోనైనా బంగారు పతకం గెలిచిన మొదటి భారత ఆర్చర్లుగా రికార్డుల్లోకి ఎక్కారు. జ్యోతి సురేఖ వెన్నం, పర్నీత్ కౌర్, అదితీ గోపించంద్ స్వామితో కూడిన మహిళల కాంపౌండ్ ఆర్చరీ బృందం ఫైనల్లో మెక్సికో ఆర్చర్లను ఓడించింది. ఫైనల్ రౌండ్‌లో గురి తప్పకుండా బాణం విసిరిన ఈ ముగ్గురు 235-229తో విజేతగా నిలిచారు. అనంతరం పోడియంపై భారత జాతీయ పతాకాన్ని రెపరెపలాడించారు. 'మాకు చాలా సంతోషంగా ఉంది. మేము ఈ పోటీల్లో భారతదేశానికి మొదటి పతకం అందించాం. టోర్నీ ఆరంభం నుంచి ఫైనల్ ఫైట్ వరకూ మేము ఆటపైనే ఎక్కువ దృష్టి పెట్టాం. కచ్చితంగా పసిడి పతకం గెలుస్తామనే నమ్మకంతో బరిలోకి దిగాం' అని అదితీ తెలిపింది. డిఫెండింగ్ చాంపియన్‌పై భారత మహిళా ఆర్చర్లకు మొదటి రౌండ్‌లోనే బై లభించింది. ఆ తర్వాతి రౌండ్‌లో జ్యోతి సురేఖ, పర్నీత్, అదితీలు చైనీస్ తైపీ, టర్కీకి చెందిన ఆర్చర్లను ఓడించి క్వార్టర్స్‌లో అడుగు పెట్టారు. అయితే.. సెమీస్‌లో వీళ్లకు డిఫెండింగ్ చాంపియన్ కొలంబియా జట్టుతో గట్టి పోటీ ఎదురైంది. హోరాహోరీగా జరిగిన ఆ పోటీలో భారత ఆర్చర్లు 220-216 తో అద్భుత విజయం సాధించారు. ఫైనల్లో కూడా ఈ ముగ్గురు జోరు కొనసాగించి గోల్డ్ మెడల్ అందుకున్నారు. ఈ టోర్నీ నుంచి భారత పురుషుల జట్టు ఓటమితో నిష్క్రమించిన విషయం తెలిసిందే. దాంతో, వచ్చే ఏడాది పారిస్ ఆతిథ్యం ఇస్తున్న ఒలింపిక్స్ పోటీలకు అర్హత సాధించలేకపోయింది.

భారత్, వెస్టిండీస్ జట్లకు జరిమానా.. ఎందుకంటే..?

భారత్, వెస్టిండీస్ జట్లకు ఐసీసీ షాకిచ్చింది. తొలి టీ20లో స్లో ఓవర్ రేటు కారణంగా రెండు టీమ్లకు జరిమానా విధించింది. బ్రియాన్ లారా స్టేడియంలో నిన్న జరిగిన మొదటి టీ20లో టీమిండియా, విండీస్ నిర్ణీత సమయంలో ఓవర్ల కోటా పూర్తి చేయలేకపోయాయి. ఈ విషయాన్ని మ్యాచ్ రిఫరీ రిచీ రిచర్డ్సన్ఐసీసీ దృష్టికి తీసుకెళ్లాడు. అంతే కాదు భారత కెప్టెన్ హార్దిక్ పాండ్యా, విండీస్ సారథి రొవ్మన్ పావెల్ తమ తప్పును అంగీకరించారు. దాంతో, ఒక్క ఓవర్ ఆలస్యంగా వేసిన భారత్కు మ్యాచ్ ఫీజులో 5 శాతం, రెండు ఓవర్లు ఆలస్యంగా వేసిన కరీబియన్ జట్టుకు 10 శాతం కోత పడింది. నిన్నటి విజయంతో ఆతిథ్య విండీస్ ఐదు టీ20ల సిరీస్లో1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. వన్డే సిరీస్లో దుమ్ము రేపిన హార్దిక్ పాండ్యా సారథ్యంలోని భారత జట్టు టీ20 సిరీసును ఓటమితో ఆరంభించింది. టాస్ గెలిచి మొదట ఆడిన విండీస్ 6 వికెట్ల నష్టానికి 149 పరుగులు చేసింది. కెప్టెన్ పావెల్(48), నికోలస్ పూరన్(41) దంచి కొట్టారు. 150 టార్గెట్‌తో బ్యాటింగుకు దిగిన భారత్ అనూహ్యంగా 4 పరగులు తేడాతో ఓడిపోయింది. తిలక్ వర్మ(39) అరంగేట్రంలోనే అద్భుత ఇన్నింగ్స్ ఆడినా.. స్టార్ ఆటగాళ్లు సూర్యకుమార్ యాదవ్(21), సంజూ శాంసన్(12) తీవ్రంగా నిరాశపరిచారు. అయితే.. ఆఖరి ఓవర్లో 10 పరుగులు అవసరం కాగా.. షెపర్డ్ కేవలం 6 రన్స్ ఇచ్చాడంతో. దాంతో, పావెల్ సేన విజయం సాధించింది. రెండో టీ20 గయానాలోని ప్రొవిడెన్స్ స్టేడియంలో ఆగస్టు 6న జరుగనుంది.

భారత్‌తో టీ20 సిరీస్..

- యువ లెగ్ స్పిన్నర్, ఆల్‌రౌండర్‌కు చోటిచ్చిన ఐర్లాండ్

భారత్తో టీ20 సిరీస్‌కు ఐర్లాండ్ సిద్ధమవుతోంది. ఈ దేశ క్రికెట్ బోర్డు 15మందితో కూడిన స్క్వాడును ప్రకటించింది. మణికట్టు గాయం నుంచి కోలుకున్న లెగ్ స్పిన్నర్ గరెత్ డెలాని, ఆల్‌రౌండర్ ఫియోన్ హ్యాండ్‌లను సెలెక్టర్లు ఎంపిక చేశారు. టీ20 వరల్ కప్ పోటీలకు అర్హత సాధించిన తర్వాత ఐర్లాండ్ ఆడుతున్న తొలి సిరీస్ ఇదే కావడం విశేషం.'పొట్టి ప్రపంచ కప్ సన్నాహకాల్లో ఉన్న మాకు ఇది తొలి సిరీస్. మెగా టోర్నీ సమయానికి మేము 15 టీ20లు ఆడుతాం. అందుకని ప్రతి మ్యాచును సీరియస్‌గా తీసుకుంటాం. జట్టులో అవసరమైన మార్పులు, మెరుగుపడాల్సిన అంశాలపై దృష్టి సారించాలని అనుకుంటున్నాం' అని ఐర్లాండ్ సెలెక్టర్ ఆండ్రూ వైట్ ఓ ప్రకటనలో తెలిపాడు.

ఐర్లాండ్ స్క్వాడ్ : పాల్ స్టిర్లింగ్(కెప్టెన్), ఆండ్రూ బల్బిర్నీ, మార్క్ అడెయర్, రాస్ అడెర్, కర్టిస్ చాంఫర్, గరెత్ డెలాని, జార్జ్ డాక్రెల్, ఫియోన్ హ్యాండ్, జోష్ లిటిల్, బ్యారీ మెక్కార్తీ, హ్యారీ టెక్టర్, లొర్కాన్ టక్కర్, థియో వాన్ వొర్కమ్, బెన్ వైట్, క్రేగ్ యంగ్.

ఆగస్టు 1న భారత్, ఐర్లాండ్ మధ్య మూడు టీ20ల సిరీస్ ప్రారంభం కానుంది. ఈమధ్యే ఫిట్‌నెస్ సాధించిన పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఈ సిరీస్‌తో పునరాగమనం చేస్తున్నాడు. దాదాపు ఏడాది తర్వాత అంతర్జాతీయ మ్యాచ్ ఆడుతున్న ఈ యార్కర్ కింగ్ ఐర్లాండ్ పర్యటనలో భారత జట్టును నడిపించనున్నాడు. నిరుడు ఆసియా కప్‌లో వెన్నెముక గాయం తిరగబెట్టడంతో బుమ్రా ఆటకు దూరమయ్యాడు. న్యూజిలాండ్‌లో సర్జరీ చేయించుకున్న అతను బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో కోలుకున్నాడు. ఫిట్‌నెస్ కోసం రోజుకు గంటల కొద్దీ బౌలింగ్ ప్రాక్టీస్ చేశాడు. వన్డే వరల్ కప్‌లోపు బుమ్రా రాటుదేలడం కోసం బీసీసీఐ ఈ సిరస్ ప్లాన్ చేసింది. ఇప్పటికే అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలెక్టర్లు టీమిండియా స్క్వాడును ప్రకటించారు.

20 ఏండ్లకుపైగా జర్నీ..

త్రిషలా నిలదొక్కుకోవడం చాలా కష్టం : ఖుష్బూ సుందర్

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో లీడింగ్ హీరోయిన్‌గా రెండు దశాబ్దాలకుపైగా సక్సెస్‌ఫుల్‌గా కెరీర్ సాగించడం అంత చిన్న విషయం ఏం కాదు. అలాంటి అరుదైన ట్రాంపై వెళ్తోంది చెన్నై చంద్రం త్రిష . తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో స్టార్ హీరోలతో సినిమాలు చేస్తూ రెండు దశాబ్దాలకుపైగా మూవీ లవర్స్‌ను ఫిదా చేస్తోంది. త్రిష ప్రయాణంపై నటి ఖుష్బూ సుందర్ చేసిన కామెంట్స్ ఇప్పుడు టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారాయి. ఓ చిట్ చాట్లో ఖుష్బూ మాట్లాడుతూ.. నటీమణులు 20 ఏండ్లుగా పరిశ్రమలో నిలదొక్కుకోవడం చాలా కష్టం. కానీ త్రిష 20ఏళ్లకుపైగా లీడింగ్ హీరోయిన్‌గా కొనసాగుతూ నంబర్వన్ నటిగా నిలబడింది. త్రిష మేల్ సూపర్ స్టార్ లాగా క్రౌడ్ పుల్లర్.. అంటూ కితాబిచ్చింది ఖుష్బూ సుందర్. అలనాటి అందాల తార ఖుష్బూ ఇలా త్రిషను ఆకాశానికెత్తేస్తూ చేసిన కామెంట్స్ ఇప్పుడు ట్రెండింగ్ అవుతున్నాయి.

ఈ ఏడాది మణిరత్నం భారీ మల్టీస్టారర్ పొన్నియన్ సెల్వన్-2తో మంచి సక్సెస్ అందుకుంది త్రిష. ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీయెస్ట్ హీరోయిన్‌గా మారిపోయింది. ఈ భామ నటిస్తోన్న సినిమాల్లో ఒకటి విజయ్‌తో కలిసి నటిస్తున్న లియో. మరోవైపు మలయాళ స్టార్ హీరో మోహన్‌లాల్ నటిస్తోన్న రామ్.. పార్టు 1 ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.

త్రిష తమిళంలో ది రోడ్, సథురంగ వెట్టై 2 సినిమాలు ఏచస్తోంది. అంతేకాకుండా లోకనాయకుడు కమల్ హాసన్-మణిరత్నం కాంబినేషన్లో రాబోతున్న కమల్ హాసన్ 234లో త్రిష ఫైనల్ అయినట్టు ఇన్‌సైడ్ టాక్. అజిత్ కుమార్, మగిజ్ తిరుమేని కాంబోలో వస్తున్న విదాముయార్చిలో కూడా త్రిష పేరునే పరిశీలిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. దీనిపై రానున్న రోజుల్లో క్లారిటీ వచ్చే ఛాన్స్ ఉంది.

మాళవిక మోహనన్ సోయగానికి నెటిజన్లు ఫిదా..

మంత్రముగ్ధులను చేసే అందం, క్యూట్ క్యూట్ ఎక్స్ ప్రెషన్స్‌తో సోషల్ మీడియాను షేక్ చేసే భామలు ఇండస్ట్రీలో చాలా మందే ఉన్నారు. ఈ జాబితాలో టాప్ ప్లేస్లో ఉంటుంది మలబార్ సోయగం మాళవిక మోహ నన్. పొట్టి డ్రెస్లో, చీరకట్టులో, ట్రెండీ కాస్ట్యూమ్‌లో.. ఇలా ఏ లుక్లోనైనా అందరినీ ఇంప్రెస్ చేయాలంటే మాళవిక తర్వాతే ఎవరైనా అని ఆమె సోషల్ మీడియా ఫాలోయింగ్ చూస్తే తెలిసిపోతుంది. విజయ్ నటించిన మాస్టర్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది. తమిళం, మలయాళం, హిందీతోపాటు తెలుగులో సూపర్ క్రేజ్ సంపాదించుకున్న మాళవిక మోహనన్ నెట్టింట పోస్ట్ పెట్టిందంటే చాలు.. నెటిజన్లు నిద్రపోవడం కష్టమే. ఎప్పటికప్పుడూ మెస్మిరైజింగ్ లుక్‌తో మెరిసిపోతూ.. అందరినీ ఫిదా చేస్తున్న మాళవిక మోహనన్ పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా నెటిజన్లు, మూవీ లవర్స్, ఫాలోవర్లు, అభిమానులు మలబార్ భామకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. సోషల్ మీడియా క్వీన్, అందాల మల్లు కుట్టీకి పుట్టినరోజు శుభాకాంక్షలు అంటూ ఫొటోలు, వీడియోలను షేర్ చేస్తున్నారు నెటిజన్లు. బర్త్ డే విషెస్ అందిస్తూ తంగలాన్ నుంచి మాళ వికా మోహనన్ లుక్ విడుదల చేశారు. మాళవిక ఇదివరకెన్నడూ చూడని విధంగా డీగ్లామరైజ్‌డ్‌గా కనిపించబోతున్నట్టు స్టన్నింగ్ స్టిల్‌తో క్లారిటీ ఇచ్చేశాడు.

మనం సినిమా

manamcinema

షాకింగ్ లుక్‌లో మోహన్ లాల్ భారీ చిత్రం ఫస్ట్ లుక్

మోలీవుడ్ సినిమా మెగాస్టార్ మోహన్ లాల్ హీరోగా ఇప్పుడు పలు భారీ చిత్రాలు చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ చిత్రాల్లో తన స్వీయ దర్శకత్వంలో ప్లాన్ చేస్తున్న బిగ్గెస్ట్ ప్రాజెక్ట్‌నే బరోజ్. మరి ఈ చిత్రం నుంచి మేకర్స్ ఓ సాలిడ్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ని రిలీజ్ చేశారు. మరి ఇందులో అయితే మోహన్‌లాల్ ఊహించని లుక్‌లో గుండుతో ఓ రాజ సింహాసనం మీద కూర్చుని కనిపిస్తున్నారు. ఇది మాత్రం ఊహించనిది అని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి బరోజ్ అనే టైటిల్ ని కూడా దీనితోనే అనౌన్స్ చేయగా ఈ భారీ చిత్రం పాన్ ఇండియా లెవెల్లో అందులోని 3డి లో రిలీజ్ చేస్తున్నట్టుగా ప్లాన్ చేస్తున్నారని కన్ఫర్మ్ అయ్యింది. అయితే ఈ చిత్రం డి గామా నిధి సంరక్షకుడు జీవిత చరిత్ర ఆధారంగా అయితే తెర కెక్కిస్తుండగా ఈ ఏడాది క్రిస్మస్ కానుకగా ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా రిలీజ్ చేసే ప్లాన్ చేస్తున్నారు.



అంచనాలకు మించి గేమ్ ఛేంజర్..

కియారా అద్వానీ కామెంట్స్ వైరల్

బాలీవుడ్ భామ కియారా అద్వానీ ప్రస్తుతం తెలుగులో రాంచరణ్‌తో గేమ్ ఛేంజర్‌లో నటిస్తోన్న విషయం తెలిసిందే. స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా గురించి కియారా అద్వానీ ఇటీవలే ఓ ఇంట్రెస్టింగ్ చెప్పి.. మూవీ లవర్స్‌లో జోష్ నింపింది. టీం అంతా కలిసి ఈ సినిమాను రెండేళ్ల నుంచి షూట్ చేస్తుంది. 2023 చివరికల్లా సినిమా పూర్తవుతుందని చిత్రయూనిట్ ఆశిస్తోంది. రాంచరణ్ తనకు ప్రియమైన స్నేహితుడని, శంకర్ నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నానని చెప్పింది. గేమ్ ఛేంజర్ చాలా బాగా డిజైన్ చేశారు. ఈ సినిమా కోసం నా వేళ్లు వంకర పోయాయంటే అర్థం చేసుకోండి. ప్రతీ ఒక్కరి అంచనాలకు మించి సినిమా ఉంటుంది. మేమంతా అహర్నిశలు చెమటోడ్చి పని చేశామంటూ చెప్పుకొచ్చింది. ఈ ఒక్క అప్‌డేట్‌తో సినిమా కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు బొనాంజా గిఫ్ట్ అందబోతుందని క్లారిటీ ఇచ్చేసింది కియారా అద్వానీ. రాంచరణ్ 15 ప్రాజెక్టుగా వస్తోన్న గేమ్ ఛేంజర్ ఫస్ట్ లుక్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతూ.. సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. పొలిటికల్ థ్రిల్లర్ జోనర్లో తెరకెక్కుతున్న గేమ్ ఛేంజర్లో బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్ విలన్‌గా నటిస్తుండగా.. రాజోలు బ్యూటీ అంజలి మరో ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఎస్జే సూర్య, శ్రీకాంత్, సముద్రఖని, నవీన్ చంద్ర, జయరాయ్, సునీల్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యాన్ప దిల్ రాజు అత్యంత భారీ బడ్జెట్తో తెరకెక్కిస్తున్నారు. గేమ్ ఛేంజర్ చిత్రానికి కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తుండగా.. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ అందిస్తున్నారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.